మిర్యాలగూడ కాంగ్రెస్ టికెట్ కోసం 17 మంది దరఖాస్తులు

నవతెలంగాణ-మిర్యాలగూడ

రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. అందులో భాగంగా మిర్యాలగూడ నుంచి అత్యధిక మంది టికెట్ కోసం దరఖాస్తు చేసుకున్నారు. చివరి రోజు నాటికి ఆశావహుల సంఖ్య 17 కు చేరుకుంది. ఇందులో కుందూరు రఘువీర్‌రెడ్డి, అలుగుబెల్లి అమరేందర్‌రెడ్డి, బీఎల్ఆర్, శంకర్‌నాయక్, పగిడి రామలింగయ్యయాదవ్, చిరుమర్రి కృష్ణయ్య, ముదిరెడ్డి నర్సిరెడ్డి, ఎండీ. జానీ, బెజ్జం సైదులు (సాయి), నూకల వేణుగోపాల్ రెడ్డి, చిలుకూరి బాలు, తమ్ముడు బోయిన అర్జున్, పుట్టల కృపయ్య, గుండు నరేందర్‌గౌడ్, నాగునాయక్, జటంగి వెంకట నరసయ్యయాదవ్, ముట్టినేని వీరయ్య దరఖాస్తు చేసుకున్నారు. వీరిలో ఎస్సీ, ఎస్టీలు 25 వేలు, ఓసీ, బీసీలు 50 వేలు దరవత్తు చెల్లించారు.

డెక్కన్ సిమెంట్స్ సహకారంతో ఓ గ్రామం సమగ్రాభివృద్ధి

నవతెలంగాణ-పాలకవీడు

మండలంలోని భవానిపురం డెక్కన్ సిమెంట్స్ యాజమాన్యం సహకారంతో, సమీప గ్రామం మహంకాళిగూడెం అభివృద్ధి జరుగుతుందని స్థానిక సర్పంచ్ శ్వేత విజయ్ తెలిపారు. 40 లక్షల రూపాయలు కేటాయించి సీసీరోడ్లు, మరుగుదొడ్లు,డ్రయినేజీల నిర్మాణం, అనేక ప్రజా ఉపయోగ పనులు చేపట్టారు.ఈ పనులను కర్మాగారం వైస్ ప్రెసిడెంట్ ఎస్. శ్రీనివాసరాజు, జీఎం నాగమల్లేశ్వరరావు ప్రారంభించారు.ఈ కార్యక్రమానికి భారత రాష్ట్ర సమితి మండల అధ్యక్షులు కిష్టపాటి అంజిరెడ్డి, ఉపసర్పంచ్ శోభారాణిదాసు, రైతు సమన్వయ సమితి జిల్లా సభ్యులు దర్గారావు, పీఏసీఎస్ చైర్మెన్ సత్యనారాయణరెడ్డి, వార్డుసభ్యులు శ్రీనారాయణ, మరియమ్మ, జిల్లా ప్రసాద్, మరియదాసు, పిడమర్తి ప్రేమకుమార్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



హుజూర్‌నగర్‌లో నకిలీ ఫెస్టిసైడ్ పురుగుల మందు దందా

- అధికారుల తనిఖీల్లో వెల్లడి
- రూ.2 కోట్ల విలువైన పెస్టిసైడ్ పురుగుల మందుల సీజ్

నవతెలంగాణ-హుజూర్‌నగర్

హుజూర్‌నగర్ పట్టణంలో నకిలీ ఫెస్టిసైడ్ మందుల దందా వెలుగులోకి వచ్చింది.గురువారం అర్ధరాత్రి వరకు వ్యవసాయ శాఖ అధికారులు చేసిన తనిఖీల్లో సుమారు రూ.2 కోట్ల విలువైన పురుగుల సీజ్ చేశారు.అగ్రికల్చర్ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. బెయర్ యూపీఎల్ఎఫ్ఎంపీ, కొట్టావా అగ్రిఫైన్ టీడీజీఎల్ సిమ్ జంట పెస్టిసైడ్ కంపెనీల పేరిట నకిలీ పురుగుల మందులు అమ్ముతున్న లక్ష్మీ ఫస్టిసైడ్ దుకాణంలో పట్టణంలోని కొంతమంది పెస్టిసైడ్ దుకాణాల యజమానులు, రైతుల ఫిర్యాదు మేరకుతనిఖీ చేయడానికి వ్యవసాయ శాఖ అధికారులు వెళ్ళగా దుకాణ యజమాని తమ్మి వెంకట సీతారాంరెడ్డి దుకాణం మూసి వెళ్లిపోయాడు.దీంతో వ్యవసాయ శాఖ అధికారులు తాళాలు పగులగొట్టి తనిఖీలు నిర్వహించి సుమారు రూ.80 లక్షల విలువైన పలు కంపెనీల పురుగుల మందులు లభ్యం కావడంతో సీజ్ చేశారు.అనంతరం తహసీల్దార్ నాగార్జున్‌రెడ్డి పర్యవేక్షణలో మరో గోదాంను తనిఖీ చేశారు.సుమారు కోటి రూపాయల పైచిలుకు పురుగుల మందు స్టాకును సీజ్ చేశారు. కొంతకాలంగా ఈ నకిలీ మందులు అమ్మకాలు జరుపుతున్నారని వ్యవసాయ అధికారులకు పలు కంపెనీల ప్రతినిధులు ఫిర్యాదు చేసినప్పటికీ కూడా పట్టించుకోలేదని విమర్శలు ఉన్నాయి.ప్రస్తుతం సీజ్ చేసిన ఈ నకిలీ పురుగుల మందులు పరీక్షల నిమిత్తం ల్యాబ్‌కు పంపిస్తామని డీఏఓ రామారావునాయక్ ఆదేశాల మేరకు మేరకు చర్యలు తీసుకుంటామని ఏవో సువర్ణకుమారి తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఓ నరేష్‌గౌడ్ ,రెవెన్యూ అధికారులు షరీఫ్,శ్రీనివాసరావు పాల్గొన్నారు.

జానారెడ్డికి రిటైర్‌మెంట్..?



- రంగంలోకి వారసులు
- త్యాగమా..? అలసిపోయరా..?
- 40 ఏండ్ల రాజకీయ జీవితానికి స్వస్తి
- జిల్లాలో మారనున్న పొలిటికల్ ముఖచిత్రం

నవతెలంగాణ- నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి

కాంగ్రెస్ సీనియర్ నేత కుందూరు జానారెడ్డి రాజకీయాల నుంచి రిటైర్‌మెంట్ తీసుకున్నారా..? లేక వారసుల కోసం తన సీటును త్యాగం చేశారా..? అన్న చర్చ ఉమ్మడి నల్లగొండ జిల్లా రాజకీయ వర్గాల్లో జోరుగా చర్చ నడుస్తోంది. ఒకటీ కాదు రెండు కాదు.. ఏకంగా 40 ఏండ్ల పాటు జిల్లా రాజకీయాల్లో చక్రం తిప్పారు. ఉమ్మడి పాలన కాలం నాటి నుంచే రాష్ట్రవ్యాప్తంగా తనదైన ముద్రను వేశారు.ఇక రాజకీయాలు చాలు అనుకున్నారో... లేక వారసులకు రాజకీయ భవిష్యత్తుకు పునాదులు వేయాలని భావించారో.. తెలియదు గానీ మొత్తానికి వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేయడం అనుమానంగానే కన్పిస్తోంది. ఎందుకంటే.. ఇప్పటికే తనయులిద్దరూ నాగార్జునసాగర్, మిర్యాలగూడ టికెట్ల కోసం దరఖాస్తు చేసుకోవడంతో రిటైర్‌మెంట్ చర్చకు తెరలేచింది.

40 ఏండ్ల రాజకీయ జీవితం.. ఎన్నో మలుపులు

కుందురూ జానారెడ్డి 1974లో జయప్రకాష్ నారాయణ చేపట్టిన సంపూర్ణ క్రాంతి ఉద్యమానికి ఆకర్షితుడై జనతా పార్టీలో చేరారు. అనంతరం ఎన్‌టీఆర్ స్థాపించిన తెలుగుదేశం పార్టీ నుంచి తన రాజకీయ జీవితాన్ని ప్రారంభించారు. తొలిసారిగా 1983 ఎన్నికల్లో చలకుర్తి(ప్రస్తుత నాగార్జునసాగర్) నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా గెలుపొందారు. అదే నియోజకవర్గం నుంచి 6 సార్లు ఎమ్మెల్యేగా గెలిచి అసెంబ్లీకి వెళ్లారు. అయితే 1989లో ఎన్‌టీఆర్ అవలంభిస్తున్న విధానాలను వ్యతిరేకించి టీడీపీ నుంచి బయటకు వచ్చారు. రెండు తెలుగు రాష్ట్రాల్లో అత్యధిక కాలం మంత్రిగా పనిచేసిన రికార్డు సైతం జానారెడ్డిపైనే ఉండడం గమనార్హం. వ్యవసాయం, సహకార సంఘాలు, మార్కెటింగ్, అటవీశాఖ, పశుసంవర్ధక శాఖ, మత్స్య పరిశ్రమ, కొలతలు, తూనికలు, రవాణా, రోడ్లు, భవనాలు, గృహ, పంచాయతీ రాజ్, గ్రామీణ నీటి సరఫరా, హోంమంత్రిత్వ బాధ్యతలు నిర్వర్తించారు.

సొంతంగా పార్టీ స్థాపించి.. ఆపై కాంగ్రెస్‌లో వీలినం చేసి..

రెండు తెలుగు రాష్ట్రాల్లో కుందూరు జానారెడ్డి అందరికీ సుపరిచితుడే. వివాదాలకు దూరంగా ఉంటూ రాజకీయాల్లో తనకంటూ ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్నారు. అయితే ఆయన జీవితంలోనూ కొన్ని ఆసక్తికర ఘటనలు లేకపోలేదు. అప్పటి ముఖ్యమంత్రి ఎన్‌టీఆర్ 1988 సంవత్సరంలో ఏకకాలంలో 30 మంది మంత్రులను హఠాత్తుగా మంత్రివర్గం నుంచి తొలగించడంతో జానారెడ్డి ఎన్‌టీఆర్‌ను తీవ్రంగా విభేదించారు. టీడీపీని వీడి సొంతంగా తెలుగు మహానాడు పేరుతో సొంత పార్టీని స్థాపించారు. కానీ కొంతకాలానికే ఆ పార్టీని కాంగ్రెస్‌లో వీలినం చేశారు. మొత్తంగా జానారెడ్డి ఏడుసార్లు ఎమ్మెల్యేగా విజయం సాధించగా, మూడుసార్లు ఓటమి పాలయ్యారు.

వారసుల కోసమేనా..?

కాంగ్రెస్ సీనియర్ నేత జానారెడ్డి తనయులు కుందూరు రఘువీర్ రెడ్డి, జయవీర్‌రెడ్డిలను ఇప్పటివరకు ఏ ఎన్నికల్లోనూ పోటీ చేయించలేదు. కానీ ఆయనకు వయస్సు పైబడుతుండడం.. ప్రజల్లోకి తనయులు దూసుకెళ్తుండడమో.. లేక రాజకీయ భవిష్యత్తు కోసమో.. తెలియదు గానీ ఈసారి తనయులిద్దరూ అసెంబ్లీ ఎన్నికల బరిలోకి దిగేందుకు సిద్ధమయ్యారు. ఇప్పటికే పెద్ద కొడుకు రఘువీర్ రెడ్డి మిర్యాలగూడ నియోజకవర్గ అసెంబ్లీ సీటు కోసం దరఖాస్తు చేసుకోగా, చిన్నకొడుకు జయవీర్‌రెడ్డి నాగార్జునసాగర్ కాంగ్రెస్ టికెట్ కోసం దరఖాస్తు చేసుకోవడం గమనార్హం. నిజానికి గత నాగార్జునసాగర్ ఉపఎన్నికలోనే తనయుడు రఘువీర్‌రెడ్డిని రంగంలోకి దింపాలని చూసినా.. అప్పటి పార్టీ పరిస్థితుల దృష్ట్యా జానారెడ్డే స్వయంగా పోటీ చేయాల్సి వచ్చింది.

జానా టికెట్ ప్రయత్నాలు ఫలించేనా..

జానారెడ్డి ఈసారి తన కొడుకులిద్దరికీ టికెట్ ఇప్పించుకునేందుకు ప్రయత్నిస్తున్నట్టు సమాచారం. అయితే గత అసెంబ్లీ ఎన్నికల సమయంలోనే నాగార్జునసాగర్ నుంచి జానారెడ్డి, మిర్యాలగూడ నుంచి రఘువీర్ రెడ్డి పోటీ చేయాలని ప్రయత్నించినా.. అప్పట్లో జిల్లా కాంగ్రెస్‌లోని గ్రూప్ వార్ వల్ల సాధ్యం కాలేదనే ప్రచారం ఉంది.కానీ ఈసారి ఎట్టి పరిస్థితుల్లోనూ కొడుకులిద్దరూ రాజకీయ ఆరంగ్రేటం చేయడం పక్కాగా కన్పిస్తోంది. మరీ జిల్లా కాంగ్రెస్‌లో ఉన్న గ్రూప్ వార్ వల్ల పరిస్థితి ఏ మలుపులు తిరుగుతుందో తెలియని పరిస్థితి. ఇదిలావుంటే.. ఇన్నాళ్లూ జానారెడ్డి లేని అసెంబ్లీ ఎన్నికలను చూడని క్యాడర్.. తనయులను రిసీవ్ చేసుకుంటారా.? లేదా..? అన్నది వేచిచూడాల్సిందే.

ఖాళీ టీచర్ పోస్టులను భర్తీ చేయాలి

- విలేకరుల సమావేశంలో జూలకంటి రంగారెడ్డి

నవతెలంగాణ-మిర్యాలగూడ



రాష్ట్రంలో ఖాళీగా ఉన్న టీచర్ పోస్టులన్నిటిని వెంటనే భర్తీ చేయాలని మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక సీపీఐ(ఎం) కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. రాష్ట్రవ్యాప్తంగా 25 వేలకుపైగా టీచర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని, కేవలం 6,612 పోస్టులకు మాత్రమే భర్తీ చేస్తామనడం సరికాదన్నారు. ఇప్పటికే బదిలీలు లేక పదోన్నతులు రాక టీచర్లు అనేక ఇబ్బందులు పడుతున్నారని, పదోన్నతులు పొందక రిటైర్డ్ అయ్యే పరిస్థితి ఏర్పడిందని వాపోయారు. బదిలీలు, పదోన్నతుల విషయంపై ప్రభుత్వం ఫిబ్రవరిలో నోటిఫికేషన్ జారీ చేసిన కొందరు కోర్టులో పిటిషన్ వేయడం వల్ల స్టే వచ్చిందని, ఇప్పటివరకు ఆ స్టేను ఎత్తి వేయించలేక పోయారన్నారు. టీచర్ల భర్తీ కూడా అదే పరిస్థితి ఉంటుందన్నారు. ఎన్నికలు సమీపిస్తున్న కొద్ది నోటిఫికేషన్ జారీ చేస్తామండంలో ప్రభుత్వ చితశుద్ధి కనిపించడం లేదన్నారు. గృహలక్ష్మి లబ్ధిదారులు ఎంపికలో ఆ పార్టీ కార్యకర్తలకు ఇస్తున్నారని, బీసీ, మైనార్టీ బందులు కొందరికి ఇచ్చి చేతులు దులుపుకుంటున్నారని ఆరోపించారు. ఊరికో కోడి ఇంటికో ఈక మాదిరిగా పథకాలు అమలు చేస్తున్నారని విమర్శించారు. ఎన్నికల సమయంలో ప్రకటించిన పథకాలు అమలు చేసే విషయంలో చిత్తశుద్ధి కనిపించడం లేదన్నారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు పంపిణీ చేసినందుకు లబ్దిదారులు ఎంపిక చేశారు తప్ప ఇల్లు పంపిణీ చేయలేదన్నారు. వీఆర్ఏల పరిస్థితి కూడా మరి దారుణంగా మారిందని తెలిపారు. ప్రకటించిన పథకాలన్నీ పకడ్బదీగా అమలు చేయాలని, అర్హులైన వారందరికీ పథకాలు అందించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, జిల్లా సహాయ కార్యదర్శి రాగిరెడ్డి మంగారెడ్డి, దేవిరెడ్డి అశోక్ రెడ్డి, వెంకటరెడ్డి, చిరుమర్రి బిక్షం, దరోజు బ్రహ్మచారి తదితరులు పాల్గొన్నారు.

కారు ఢీకొని బాలుడు మృతి

నవతెలంగాణ -రాజాపేట



ప్రమాదవశాత్తు కారు ఢీకొనడంతో బాలుడు మృతి చెందిన సంఘటన శుక్రవారం రాజపేట మండల కేంద్రంలో చోటు చేసుకుంది. ఎస్సై సుధాకర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. రాజపేట గ్రామానికి చెందిన బిర్రు శ్యాంసుందర్ చిన్న కుమారుడు ధనుష్ (6)వారి ఇంటి ముందు ఉన్న కనకయ్య ఇంటికి వెళ్లి ఆడుకొని తిరిగి ఇంటికి వస్తున్న క్రమంలో సుమారు ఉదయం 07.30 సమయంలో ప్రమాదవశాత్తు బొందుగుల సర్పంచ్ కంచర్ల శ్రీనివాస్ రెడ్డికి చెందిన కారు ఢీ కొట్టింది. తలకు తీవ్రగాయలు కావడంతో వెంటనే ప్రమాదాన్ని గమనించిన కుటుంబ సభ్యులు ధనుష్‌ని చికిత్స నిమిత్తం భువనగిరి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ డాక్టర్ పరిక్షించి ధనుష్ చనిపోయా డని నిర్ధారించారు. దీంతో తల్లిదండ్రులు కన్నీరు మున్నీరయ్యారు. రాజాపేట పట్టణ కేంద్రంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. కావున ప్రమాదానికి కారణమైన కారు ఓనర్ కంచర్ల శ్రీనివాస్ రెడ్డి పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సైతెలిపారు.

పేద ప్రజలకు ఉచిత వైద్యం అందించడమే లక్ష్యం

- జిల్లా పరిషత్తు చైర్మెన్ ఎలిమినేటి సందీప్‌రెడ్డి, ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి

నవతెలంగాణ-చౌటుప్పల్



పేద ప్రజలకు ఉచిత వైద్యం అందించడమే ప్రభుత్వ లక్ష్యమని జిల్లా పరిషత్తు చైర్మెన్ ఎలిమినేటి సందీప్‌రెడ్డి, మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం చౌటుప్పల్ మున్సిపల్ పరిధిలోని లక్కారంలోని 8వ వార్డులో ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి పర్యటించి వార్డులోని సమస్యలను ప్రజలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పట్టణకేంద్రంలోని రామ్‌నగర్‌లోని 13వ వార్డులో ఏర్పాటుచేసిన బస్తీ దవాఖానాను వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా బస్తీ దవాఖానాలు, ప్రభుత్వ రెసిడెన్షియల్ పాఠశాలలను ప్రభుత్వం ఏర్పాటుచేస్తుందన్నారు. ప్రజలు అనారోగ్యాలపాలై అప్పులపాలు కాకుండా వంద పడకల దవాఖానాలు, డయాలసిస్ సెంటర్లను ఏర్పాటుచేశామన్నారు. అన్ని రంగాల ప్రజల అభివృద్ధి కోసం సీఎం కేసీఆర్ ఎంతో కృషిచేస్తున్నారని తెలిపారు. కస్తూర్బా పాఠశాలను ఎమ్మెల్యే సందర్శించి ఉపాధ్యాయులు, విద్యార్థులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్, సింగిల్‌విండో చైర్మన్లు వెన్‌రెడ్డి రాజు, చింతల దామోదర్‌రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మెన్ బత్తుల శ్రీశైలంగౌడ్, బీఆర్ఎస్ మున్సిపల్ అధ్యక్షులు ముత్యాల ప్రభాకర్‌రెడ్డి, డీఎంహెచ్ఓ మల్లికార్జున్, డాక్టర్ సుమన్‌కల్యాణ్, మున్సిపల్ కమిషనర్ భాస్కర్‌రెడ్డి, కౌన్సిలర్లు కోరగోని లింగస్వామి, కొయ్యడ సైదులుగౌడ్, సుల్తాన్ రాజు, పోలోజు శ్రీధర్‌బాబు, ఎమ్‌డి.బాబాషరీఫ్, బండమీది మల్లేశం, ఆలె నాగరాజు, గ్రంథాలయ చైర్మన్ ఉడుగు మల్లేశ్‌గౌడ్, నాయకులు బొడిగె బాలకృష్ణగౌడ్, పాశం సంజయ్‌బాబు, కానుగు బాలరాజు, నవీన్‌రెడ్డి, ఎంఎస్.గౌడ్, పరమేశ్, వైద్యులు పాల్గొన్నారు.

ఐటీ ఉద్యోగాలకు సెప్టెంబర్ 1న మెగా జాబ్ మేళా

- వచ్చెనెల రెండో వారంలో ఐటీ హబ్ ప్రారంభానికి ఏర్పాట్లు
- 500 మంది ప్లేస్‌మెంట్‌కు అవకాశం
- శాసన సభ్యులు కంచర్ల భూపాల్‌రెడ్డి

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్



నల్లగొండ ఐటీ హబ్‌లో స్థానిక యువతకు ఐటీ ఉద్యోగాల కోసం సెప్టెంబర్ 1న నల్లగొండ పట్టణంలోని లక్ష్మి గార్డెన్‌లో తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ (టాస్క్) ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళాను నిర్వహిస్తున్నట్లు శాసన సభ్యులు కంచర్ల భూపాల్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ఆర్‌వీ.కర్ణన్, ఐటీ ఇన్వెస్ట్‌మెంట్స్ సీఈ విజయ రంగినేని, టాస్క్ సీఈ ఓ శ్రీకాంత్ సిన్హా, మున్సిపల్ చైర్మెన్ ఎం.సైదిరెడ్డిలతో కలిసి జాబ్ మేళా పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు. ఈ జాబ్ మేళాలో 14 కంపెనీలు పాల్గొంటాయని తెలిపారు. స్థానిక యువత ఆన్‌లైన్ tinyurl కామెంట్ లేదా 2xfk6wdc ద్వారా దరఖాస్తు చేసుకుని పెద్ద ఎత్తున పాల్గొనాలని సూచించారు. ఈ కంపెనీ ల ద్వారా ఒక లక్ష 20 వేల రూపాయాల ప్యాకేజీ నుండి 25 లక్షల ప్యాకేజీ అర్హతలు, నైపుణ్యం ఆధారంగా ఇవ్వడానికి కంపెనీ లు సిద్దంగా ఉన్నాయని తెలిపారు. సుమారు 15 కంపెనీలు ముందుకు వచ్చాయని తెలిపారు. 98 కోట్ల రూపాయలతో నిర్మిస్తున్న ఐటీ హబ్‌ను సెప్టెంబర్ రెండవ వారంలో ప్రారంభంకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు.15 కంపెనీ ల ద్వారా 500 మందికి ప్లేస్ మెంట్ కల్పించ నున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో టాస్క్ నల్లగొండ క్లస్టర్ మేనేజర్ జీ.సుధీర్, డైరెక్టర్ ప్లేస్ మెంట్స్ ప్రదీప్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ప్రజా పోరాటాలు ఏనాడు వృథా కావు

- సీపీఐ(ఎం) పోరాటాల ఫలితమే వడపర్తి కత్వాకు నిధులు మంజూరు
- జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్

నవతెలంగాణ -భువనగిరిరూరల్



యాదాద్రి భువనగిరి జిల్లా స్థానిక సమస్యలపై సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో పోరాటాలు నిర్వహించడంతో బస్వాపురం రిజర్వాయర్‌కు సంబంధించి వడపర్తి కత్వా వద్ద మినీడ్యామ్ ఏర్పాటు చేసి తద్వారా భువనగిరికి బీబీనగర్ చెరువుకు గోదావరి జలాలను అందించేందుకు ప్రభుత్వ ఉత్తర్వులు మంజూరు చేసినట్టు అధికారులు తెలిపారు. గోదావరి జలాల కోసం సీపీఐ(ఎం) పోరాట ఫలితంగానే వడపర్తి కత్వాకు నిధులు మంజూరు అయినవి.

మండలంలోని వడపర్తి గ్రామంలో దళితుల భూములను తిమ్మాపురం నిర్వాసితులకు కేటాయింపులో సీపీఐ(ఎం),వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ కార్యాలయం వరకు పాదయాత్ర, ధర్నా ఫలితంగా తిరిగి దళితులకే భూములు కేటాయించేలా పోరాటాలు నిర్వహించింది. ఫలితంగా తిమ్మాపురం నిర్వాసితులకు హుస్నాబాద్ లో కేటాయించారు.

రామన్నపేట మండలంలోని ధర్మారెడ్డి కాల్వ మరమ్మతుల నిర్మాణం కోసం సీపీఐ(ఎం) ధర్నాలు ,రాస్తా రోకోలు నిర్వహించగా స్థానిక ఎమ్మెల్యే కాలువను సందర్శించి, మరమ్మతులు చేయించారు. కాగా సంబంధిత కాంట్రాక్టర్‌ను రద్దు చేసే పనిలో అధికారులు ఉన్నారు. రామన్నపేటలో ఏరియాస్పత్రిలో బిల్డింగ్ మరమ్మతు కోసం ఆందోళనలు చేయగా ఆస్పత్రి పునర్నిర్మాణానికి రూ.5 కోట్లు ప్రభుత్వం మంజూరు చేసింది. ఆసిఫ్ నగర్ కాల్వ మునిపంపుల వద్ద తెగిపోతే ప్రజా నిరసనలు నిర్వహించగా ఆ కాల్వకు మరమ్మతులు చేయించారు. చౌటుప్పల్ డివిజన్ కేంద్రంలో ఏరియాస్పత్రిని మంజూరు చేయాలని కోరుతూ సుదీర్ఘ పోరాట నిర్వహించగా నేడు ఆ పోరాట ఫలితంగా ఏరియాస్పత్రి మంజూరైంది.

బునాది గాని కాల్వ పూర్తి చేయాలని సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో పాదయాత్రలు ధర్నాలు రాస్తారోకోలు చేపట్టగా ఆత్మకూర్ మండలంలో కాల్వ మరమ్మతు పనులు చేపట్టారు. బస్వాపురం రిజర్వాయర్ త్వరగా పూర్తి చేయాలని భూసేకరణ జరపాలని, భూ నిర్వాసితులకు నష్టపరిహారం అందించే విషయంలో పార్టీ సుదీర్ఘ పోరాటం నిర్వహించింది. బీఎన్ తిమ్మాపురం గ్రామస్తులు చేస్తున్న పోరాటానికి మద్దతు తెలిపింది. వారికి అండగా నిలిచి, భూ నిర్వాసితులకు నష్టపరిహారం చెల్లించడంలో, ప్లాట్లు కేటాయింపులు కృషిచేసింది. తద్వారా రిజర్వాయర్ పనులు వేగవంతమయ్యాయి. మోటకొండూర్ మండలంలోని మాటూరు దళితుల భూములకు పట్టాల కోసం వ్యవసాయ కార్మిక సంఘం, సీపీఐ(ఎం) పోరాట ఫలితంగానే మాటూరు దళితులకు పట్టాలు పంపిణీ కార్యక్రమం చేపట్టారు. జిల్లాలో పార్టీ చేసిన గ్రామీణ స్థాయి పోరాటాల ఫలితంగా అనేక సమస్యల పరిష్కారానికి యంత్రాంగం కదిలింది. పాదయాత్రలు, బస్సుయాత్ర ప్రభావం చూపింది. అయినా అనేక సమస్యలు ఆ పరిష్కృతంగా ఉన్నాయి. జిల్లాకే తలమాణికమైన ఎయిమ్స్‌లో పూర్తి స్థాయి వైద్య సేవలు కోసం పార్టీ పోరాడుతూనే ఉంది. ఇటీవలనే కొన్ని డిపార్ట్‌మెంట్లలో ఇన్ పేషెంట్ సేవలు ప్రారంభమయ్యాయి.

సమస్యల పరిష్కారానికి అధికారులతో కలెక్టర్ సమీక్ష

సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో జిల్లాలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కలెక్టరేట్ ఎదుట మహా ధర్నా నిర్వహించగా కలెక్టర్ వినయ్‌కృష్ణారెడ్డి అధికారులతో ఈ నెల 23న సమీక్ష నిర్వహించారు. జిల్లాలో ప్రాజెక్టుకు సంబంధించి భూసేకరణ గురించి సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రధానంగా బస్వాపురం రిజర్వాకు సంబంధించి భూసేకరణ పూర్తిస్థాయిలో సమీక్ష చేసి, తిమ్మాపురం గ్రామానికి సంబంధించి అవార్డును త్వరగా పూర్తిచేయాలని భువనగిరి ఆర్డీవోను ఆదేశించారు. బస్వాపురం ,జంగంపల్లి, వడపర్తి ,తిమ్మాపురం, ముస్తాపురం గ్రామాలకు సంబంధించి భూసేకరణ ప్రక్రియను పూర్తి చేసి ప్రభుత్వ విడుదల చేసిన 149.08 కోట్ల రూపాయలను భూమి కోల్పోయిన రైతులకు త్వరగా పంపిణీ చేయాలని ఆదేశాలు జారీ చేశారు.

ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరంగా పోరాటం

సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్



ప్రజా సమస్యల పరిష్కారం కోసం సీపీఐ(ఎం) నిరంతరం పోరాటాలు కొనసాగిస్తుందని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్ తెలిపారు. జిల్లా సమస్యల పరిష్కారం కోసం ఆ పార్టీ ఆధ్వర్యంలో పాదయాత్ర, బస్సు యాత్ర, ధర్నాలు, రాస్తారోకాలు, నిరసన కార్యక్రమాలు, 48 గంటల కలెక్టరేట్ ముట్టడి, వంట వార్పు, మండలంలోని స్థానిక భూ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ 17 మండలాల్లో ధర్నాలు.. సుదీర్ఘమైన పోరాటాలను నిర్వహిస్తూ నిరంతరం ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాటం చేస్తుందని తెలిపారు.

తెలంగాణ సంక్షేమ పథకాలు దేశానికి ఆదర్శం



నవతెలంగాణ-నకిరేకల్

తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు దేశానికి ఆదర్శంగా నిలిచాయని స్థానిక ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మండలంలోని తాటికల్ గ్రామానికి చెందిన మాజీ ఎమ్మెల్యే అనుచరులు సుమారు 50 కుటుంబాలు బీఆర్ఎస్ పార్టీలో చిరుమర్తి సమక్షంలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి కార్యకర్త కుటుంబానికి గులాబీ పార్టీ అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ రాచకొండ శ్రీనివాస్‌గౌడ్, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

విద్యుద్ఘాతంతో మహిళ మృతి



నవతెలంగాణ-దేవరకొండ

విద్యుద్ఘాతంతో మహిళ మృతి చెందిన సంఘటన మండలంలోని కొమ్మపెళ్లి గ్రామంలో చోటు చేసుకుంది. సీఐ నాగభూషణరావు తెలిపిన వివరాల ప్రకారం...కొమ్మపల్లి గ్రామానికి చెందిన పగిళ్ల చంద్రమ్మ(68) గురువారం సాయంత్రం గ్రామంలోని దాసరి లింగయ్య ఇంట్లో బట్టలు ఉతికి ఆరవేస్తుండగా మాధవశాత్తు జే వైరు కరెంటు షాకు తగలడంతో మృతి చెందినట్లు సీఐ తెలిపారు. మృతిరాలు కుమారుడు పగిళ్ల నిరంజన్ ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

కమ్యూనిస్టుల గురించి మాట్లాడే స్థాయి కూసుకుంట్లది కాదు

- రాబోయే ఎన్నికలలో ఓడించేందుకు కమ్యూనిస్టులు సిద్ధం
- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు బండ శ్రీశైలం

నవతెలంగాణ-మునుగోడు

కమ్యూనిస్టుల గురించి మాట్లాడే స్థాయి కూసుకుంట్లది కాదని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు బండ శ్రీశైలం అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని సీపీఐ(ఎం) కార్యాలయంలో ఏర్పాటు చేసిన మండల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. పెంచిన పింఛన్ పత్రాల పంపిణీ కార్యక్రమంలో



కమ్యూనిస్టులపై కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి చేసిన వాఖ్యలను తీవ్రంగా ఖండించారు. మునుగోడులో జరిగిన ఉప ఎన్నికలలో బీఆర్ఎస్ ఓడిపోతామనే భయంతో కమ్యూనిస్టు పార్టీల మద్దతు కోరి ఎన్నికల్లో గెలిచిన మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి మునుగోడులో కమ్యూనిస్టులకు టికెట్ ఇస్తే ఓడిపోతారని అనడం సిగ్గుచేటన్నారు. రాబోయే ఎన్నికలలో మునుగోడు నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీని ఓడించేందుకు కమ్యూనిస్టులు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. కమ్యూనిస్టుల మద్దతు లేకుంటే మునుగోడు ఉప ఎన్నికల్లో కూసుకుంట్లకు గెలిచేవాడా.. అని ప్రశ్నించారు. ఈ సమావేశంలో చండూరు మండల కార్యదర్శి మోగదాల వెంకటేశం, మండల సహాయ కార్యదర్శి వరికుప్పల ముత్యాలు, మండల నాయకులు యాసరాణి శ్రీను, సాగర్ల మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

18 ఏండ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటర్‌గా నమోదు చేసుకోవాలి

- ఆర్డీఓ ఎన్.రవి

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

18 ఏండ్లు నుండి ప్రతి ఒక్కరు తప్పక ఓటరుగా నమోదు చేసుకోవాలని నల్లగొండ ఆర్డీవో ఎన్.రవి తెలిపారు. శుక్రవారం ఆర్డిఓ కార్యాలయంలో తహసీల్దార్‌లు, పోలీస్ అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. 2వ స్పెషల్ సమ్మరీ రివిజన్ -2023లో భాగంగా 92-నల్లగొండ నియోజిక వర్గంలో నేడు, రేపు అదేవిధంగా వచ్చే నెల రెండు, మూడవ తేదీలలో వారాలలో ప్రత్యేక ప్రచార దినాలు(స్పెషల్ క్యాంపైన్ డేస్) నిర్వహించబడతాయని పేర్కొన్నారు. ప్రత్యేక ప్రచార దినాలలో బూత్ లెవల్ అధికారులు ఉదయం 10 గంటలనుండి పోలింగ్ కేంద్రాల వద్ద అందుబాటులో ఉంటారని, ఓటర్ జాబితాలోని మార్పులు, చేర్పులకు, అదేవిధంగా 01 అక్టోబర్ 2023



నాటికి 18 సంవత్సరాల నిండి ఇంకా ఓటర్‌గా నమోదు కానీ వారు ఓటరుగా నమోదు చేసుకోవడానికి కావలసిన ధృవ పత్రాలను సంబంధిత పోలింగ్ కేంద్రాల బీఎల్ఓలకు ఇవ్వవచ్చని తెలిపారు. నియోజకవర్గంలోని 18 సంవత్సరాల నిండి ఓటరుగా నమోదు కానీ వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ఓటర్ నమోదు అధికారి, నల్లగొండ ఆర్డీవో రవి తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ, పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

స్కూల్ స్వీపర్లపై నిర్లక్ష్య వైఖరి సరికాదు

- సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి దండంపల్లి సత్తయ్య

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

రాష్ట్రవ్యాప్తంగా జిల్లా పరిషత్, మండల పరిషత్ స్కూల్‌లలో గత 50 సంవత్సరాలుగా పనిచేస్తున్న స్కూల్ స్వీపర్లను పర్మినెంట్ చేయకుండా వెట్టిచాకిరి చేయించుకుంటున్న ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి సరికాదని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య అన్నారు. శుక్రవారం నల్లగొండ జిల్లా పరిషత్ ముందు తెలంగాణ రాష్ట్ర జిల్లా మండల పరిషత్ స్కూల్ స్వీపర్ల సంఘం ఆధ్వర్యంలో 61వ రోజు రిలే నిరాహార దీక్షలు కొనసాగుతున్నాయి. కళ్లకు గంతలు కట్టుకొని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సత్తయ్య మాట్లాడుతూ సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని సుప్రీంకోర్టు తీర్పు చెప్పిన అమలు చేయకపోవడం సిగ్గుచేటని విమర్శించారు. అనేక పాఠశాలలో స్విపర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని, ఖాళీ పోస్టులు వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. స్వీపర్లను పర్మినెంట్ చేసి ఖాళీ పోస్టులు భర్తీ చేయాలని, ఇతర సమస్యలు పరిష్కారం అయ్యేవరకు పోరాటాలు



కొనసాగుతాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు పోలె సత్యనారాయణ, పట్టణ హమాలి యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు అవురేశ్ మారయ్య, కారింగ్ రవి, తెలంగాణ రాష్ట్ర మండల పరిషత్ జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలల స్వీపర్ల సంఘం జిల్లా అధ్యక్షులు పనస నరసింహగౌడ్, ఉపాధ్యక్షులు ఎండీ.సత్తార్, పీ.ఎల్లయ్య, ప్రధాన కార్యదర్శి ఎండి.అనీఫ్, కే.యాదగిరి, మహిళా అధ్యక్షురాలు పూలమ్మ, ఎం.నాగయ్య, లింగయ్య, ఎం.దేవి, కోటయ్య, వెంకటనారాయణ, ఎస్.స్వామి, చెన్న కృష్ణయ్య, నాగయ్య, కృష్ణవేణి, సోమలింగమ్మ తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలను విస్తృతంగా ప్రచారం చేయండి

నవతెలంగాణ-నకిరేకల్



బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం ప్రవేశపెట్టిన పథకాలను విస్తృతంగా ప్రచారం చేయాలని జెడ్పీటీసీ మాద ధనలక్ష్మి నగేష్‌గౌడ్ పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని మోదినిగూడెం గ్రామంలో వార్డు స్థాయి బూతు కమిటీలను నియమించి ఇన్‌చార్జిలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ త్వరలో జరగబోయే అసెంబ్లీ ఎన్నికలలో విజయం సాధించేందుకు ప్రతి కార్యకర్త సైనికుల్లాగా పని చేయాలన్నారు. చిరుమర్తిని అత్యధిక మెజార్టీతో ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఇమ్మడపాక వెంకన్న రాచకొండ వెంకన్న, సిలువేరు ప్రభాకర్, స్థానిక సర్పంచ్ పగడాల సైదులు, పేర్ల కృష్ణ కాంత్, చిమట పవన్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



మునుగోడు అడ్డా... కాంగ్రెస్ గడ్డ

- తెలంగాణ పీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చలమల్ల కృష్ణారెడ్డి

నవతెలంగాణ-చండూర్

మునుగోడు అడ్డ ... కాంగ్రెస్ గడ్డగా నిలిచిందని, రాబోయే రోజుల్లో కాంగ్రెస్ జెండా ఎగరవేయాలని తెలంగాణ పీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చలమల్ల కృష్ణారెడ్డి కార్యకర్తలకు, పట్టణ ప్రజలకు పిలుపునిచ్చారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. శుక్రవారం ప్రజా చైతన్య యాత్ర చండూరు మండల పరిధిలో చామలపల్లి, అంగడిపేట గ్రామాలలో ప్రజా చైతన్య యాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా చౌరస్తాలో ఆయన మాట్లాడుతూ వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో ఎవరెన్ని జిమ్మిక్కులు చేసిన తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ పార్టీకి పట్టం కడతారని అన్నారు. ప్రతి గ్రామంలో అడుగడుగునా ప్రజలు కాంగ్రెస్ పార్టీకి నీరాజనాలు పలుకుతున్నారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే, రైతులకు ఏకకాలంలో రెండు లక్షల రూపాయలు రుణమాఫీ చేస్తుందన్నారు. పేద ప్రజలకుఉపయోగపడే విధంగా అనేక సంక్షేమ పథకాలను మేనిఫెస్టోలో కాంగ్రెస్ పార్టీ ప్రకటించిందని తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వం బీసీ కుల వృత్తులకు లక్ష రూపాయలు ఇస్తామని ప్రకటించి, ఇంతవరకు ఏ గ్రామంలో కూడా ఇవ్వకపోవడం పేద ప్రజలను మోసం చేయడమేనన్నారు. మునుగోడు ఉప ఎన్నికల్లో వేల కోట్లు ఖర్చు చేశార న్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే తెల్ల పేపర్ మీద దరఖాస్తు చేసుకుంటే ప్రతి ఒక్క నిరుపేదకు గృహ లక్ష్మీ పథకం కింద మూడు లక్షల రూపాయల వెంటనే మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే, ఇందిరమ్మ పథకం కింద ఐదు లక్షల రూపాయలు ఇస్తామని కాంగ్రెస్ పార్టీ ప్రకటించినది తెలిపారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ప్రతి కార్యకర్త కాంగ్రెస్ గెలుపు కోసం కృషి చేయాలని ఆయన కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో చండూరు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కోడిగిరిబాబు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ బురుకల బిక్షమయ్యగౌడ్, మాజీ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గండు వెంకట్ గౌడ్, చెన్నారెడ్డి, ఉంగూరి యాదయ్య, నరసింహగౌడ్, ఆవుల అశోక్ తదితరులు పాల్గొన్నారు.



బీజేపీ బలోపేతానికి శ్రీకారం


నవతెలంగాణ -పెద్దవూర

తెలంగాణలో పార్టీ బలతోపేతం కోసం బీజేపీ అధిష్ఠానం కొత్త కార్యక్రమానికి శ్రీకారం చేపట్టింది. అందులో భాగంగా నాగార్జున సాగర్ పెద్దవూర మండల కేంద్రంలోని విశ్వనాథ స్పిన్నింగ్ మిల్లులో ఎమ్మెల్యే ప్రవాస్ యోజన" కార్యక్రమన్ని బీజేపీ రాష్ట్ర నాయకులు కంకణాల నివేదితరెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి కర్ణాటక రాష్ట్ర దావనగిరే జిల్లాకు చెందిన ఎమ్మెల్సీ నవీన్ జీ హాజరయ్యారు. ఈ సందర్భంగా కార్యకర్తలను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. బీజేపీని సంస్థాగతంగా పటిష్ఠ పరచాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. నాగార్జున సాగర్ నియోజకవర్గంలో 10 రోజుల పాటు మకాం వేసి, గ్రామపంచాయతీ, బూత్ కమిటీ, శక్తి కేంద్రం, మండలం, నియోజకవర్గం ఇన్‌చార్జిలతో సమీక్షలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాగార్జున సాగర్ నియోజకవర్గం పానుగోతు రవి నాయక్, కొంపెల్లి శ్రీనివాస్, రవి నాయక్, అసెంబ్లీ కన్వీనర్ చలమల వెంకట్‌రెడ్డి, మండల అధ్యక్షులు ఏరుకొండ నరసింహ, జనరల్ సెక్రెటరీ ఆంజనేయులు, సరేష్, బీజేపీ నాయకులు గోవింద్, బిజేవైఎం కంసానీ వెంకట్ రెడ్డి, మండల అధ్యక్షులు రవి, శంకర్, రామకృష్ణ, నగేష్, ప్రసాద్, గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

నర్సరీని తగలబెట్టిన దుండగులు

25 లక్షల ఆస్తి నష్టం..

నవతెలంగాణ-నార్కట్‌పల్లి



మండల పరిధిలోని ఎల్లారెడ్డిగూడెం గ్రామ శివారులో ఉన్న నార్కట్‌పల్లి వెజిటేబుల్ నర్సరీలో గుర్తు తెలియని దుండగులు గురువారం అర్ధరాత్రి నిప్పంటించారు. నర్సరీ యజమాని మహమ్మద్ తెలిసిన వివరాల ప్రకారం.. గత 8 సంవత్సరాలుగా ఎల్లారెడ్డిగూడెం గ్రామ శివారులో గల గోపాల్‌రెడ్డి రెండు ఎకరాల స్థలంలో లీజు తీసుకుని కూరగాయల నారు పెంపకం చేస్తున్నారు. నార్కట్‌పల్లి నర్సరీకి 25 లక్షల పెట్టుబడి పెట్టి కూరగాయలు మిర్చి టమాటా, వంకాయ, బంతి, నారు పెంపకం. చేస్తుండగా రోజు మాదిరిగానే గురువారం రాత్రి 8 గంటలకు నర్సరీ నుంచి వెళ్ళి వెళ్లిపోయారు. తిరిగి శుక్రవారం ఉదయం 6 గంటలకు చూసేసరికి నర్సరీ మొత్తం.గుర్తుతెలియని వ్యక్తులు వచ్చి నిప్పు అంటించడంతో పూర్తిస్థాయిలో దగ్ధమైంది. రెండు లక్షల రూపాయల విలువ గల స్ప్రింకర్లు వాటర్ లైన్, 8 లక్షలు విలువ గల నెట్లు, ట్రేలు, కోకో పీటు, బెడ్ పైపులు, బెడ్ కవర్లు, నారు పోసినట్రేలు పూర్తిస్థాయిలో కాలి బూడిద అయిపోయాయి. బాధితుడి పిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్ఐ నర్సిరెడ్డి పేర్కొన్నారు.

మోటారు సైకిళ్లను వెంటనే ఇవ్వాలి

- పెండింగ్ క్లెయిమ్స్‌ను పరిష్కరించాలి
- పోలే సత్యనారాయణ

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

రాష్ట్ర ప్రభుత్వం 2022లో భవన నిర్మాణ కార్మికులకు అసెంబ్లీలో ప్రకటించిన లక్ష మోటార్ సైకిళ్లను వెంటనే ఇవ్వాలని, తెలంగాణ బిల్డింగ్ అండ్ అదర్ కన్‌స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు పోలే సత్యనారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం నల్లగొండ మండలం రాములబండ గ్రామంలో భవన నిర్మాణం కార్మికులను కలిసి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మిక శాఖ మంత్రి మే డే సందర్భంగా భవన నిర్మాణ కార్మికులకు లక్ష మోటారు సైకిళ్ళు ఇస్తామని ప్రకటించి నేటికీ సంవత్సరం కావస్తున్న ఒక్క మోటార్ సైకిల్ కూడా ఇవ్వకపోవడం కార్మికుల పట్ల వారి కపట ప్రేమకు, చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు.వెంటనే మోటార్ సైకిల్ పంపిణీకి సంబంధించిన విధివిధానాలను



రూపొందించి పంపిణీ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. పెండింగ్‌లో ఉన్న క్లెయిమ్‌సను వెంటనే పరిష్కరించాలని కోరారు. ఈనెల 28వ తేదీన జిల్లా లేబర్ అధికారి కార్యాలయం ముందు జరిగే ధర్నాకు భవన నిర్మాణ కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం నల్లగొండ మండల ఉపాధ్యక్షులు ధోటి పరమేశ, ఈర్ల సత్యనారాయణ, కన్నెబోయిన సత్తయ్య, నక్క సత్యనారాయణ, దాసరి లింగస్వామి, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

రేషన్ షాప్ ద్వారా సబ్సిడీ సరుకులు ఇవ్వాలి

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్



నల్లగొండ

రేషన్ షాపుల ద్వారా 14 రకాల సబ్సిడీ సరుకులు ఇవ్వాలని ఐద్వా పట్టణ కార్యదర్శి భూతం అరుణ కుమారి డిమాండ్ చేశారు. అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఐద్వా ఆధ్వర్యంలో శుక్రవారం నల్లగొండ పట్టణంలోని బీటీఎస్ ప్రాంతంలో రేషన్ షాపులో 14 రకాల సరుకులు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా అరుణకుమారి మాట్లాడుతూ ప్రజా పంపిణీపై సర్వే చేసి వచ్చిన సమస్యలు పరిష్కారం కోసం సివిల్ సప్లై ఆఫీసర్‌కు మెమొరాండం ఇవ్వనున్నట్టు తెలిపారు. కేరళలో ఇచ్చిన విధంగా తెలంగాణలో కూడా 14 రకాల నిత్యవసర సరుకులు రేషన్ షాప్‌లో సబ్సిడీ ద్వారా ప్రభుత్వం పంపిణీ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఐద్వా పట్టణ సహాయ కార్యదర్శి సాబేర బేగం, జ్యోతి, లక్ష్మమ్మ జయమ్మ విజయ, సౌజన్య, తదితరులు పాల్గొన్నారు.

మిర్యాలగూడ : రేషన్ షాప్ ద్వారా 14 రకాల సబ్సిడీ వస్తువులు ఇవ్వాలని ఐద్వా టూ టౌన్ కార్యదర్శి పాదురి గోవర్ధన డిమాండ్ చేశారు. ఐద్వా ఆధ్వర్యంలో రాంచంద్రగూడెంలో శుక్రవారం సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వెంకటమ్మ అలివేలు, రాములమ్మ, నాగమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఆంగ్ల మాధ్యమంలో జనరల్ స్టడీస్ పుస్తకావిష్కరణ

నవతెలంగాణ-హాలియా

ఆంగ్లమాధ్యమంలో పోటీ పరీక్షలు రాసే అభ్యర్థుల కోసం ఆంగ్ల భాషలో రచించిన జనరల్ స్టడీస్-1 పుస్తకాన్ని టీ-సాట్ సీఈవో రాంపురం శైలేష్‌రెడ్డి టీ-సాట్ స్టూడియోలో శుక్రవారం ఆవిష్కరించారు. పుస్తక రచయితలలో ఒకరైన ఆదె సత్యనారాయణను పుస్తకావిష్కరణ సందర్భంగా సీఈవో శైలేష్‌రెడ్డి అభినందించారు. సాంకేతికంగా అభివృద్ధి చెందిన ప్రస్తుత రోజుల్లో పుస్తకాలు రాయడం ఒక యజ్ఞం లాంటిదన్నారు. ఆదె సత్యనారాయణ ఒక వైపు ఉపాధ్యాయవృత్తిలో కొనసాగుతూ పుస్తకం రచయితలలో ఒకరుగా ఉండటం, ప్రత్యేకించి పోటీ పరీక్షలకు సంబంధించిన కంటెంట్ రూపొందించడం గొప్ప విషయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో రామకృష్ణమట్ స్పానిష్ ఇతర ఫారిన్ లాంగ్వేజెస్ బోధకులు, స్కూల్ ఆఫ్ లాంగ్వేజస్ వ్యవస్థాపకులు సాయిబాబు దూళిపాళ్ల, కవిత దూళిపాళ్ల, టి-సాట్ సీనీయర్ కన్సల్టెంట్ బీటీ. గోవిందరెడ్డి, ప్రొడ్యూసర్ నంద్యాల భూపాల్‌రెడ్డి, టీన్యూస్ వాయిస్ ఓవర్ ఆర్టిస్టు సునీల్‌రెడ్డి పాల్గొన్నారు.

ఎమ్మెల్యే కంచర్ల జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

నల్లగొండ శాసన సభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి జన్మదిన వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు.

ఆయన జన్మదినాన్ని పురస్కరించుకుని పానగల్ ఛాయా సోమేశ్వరాలయంలో ఉదయం వేదపండితులు ఆయుష్య హోమం నిర్వహించారు. పుట్టిన రోజు వేడుకలకు హాజరైన అభిమానులు పూల భోకెలు, దండలకు బదులు పేద విద్యార్థులకు ఉపయోగపడే నోట్ పుస్తకాలు, పెన్సిళ్లు, పెన్నులు తేవాలంటూ భూపాల్‌రెడ్డి అభిమానులు చేసిన విజ్ఞప్తికి సానుకూలంగా స్పందించారు. అందుకు అనుగుణంగా నోట్ పుస్తకాల పంపిణీ, పెన్నులు,పెన్సిళ్ల బహుకరణ కొనసాగింది. నియోజకవర్గ వ్యాప్తంగా ఊరు, వాడ ఏకమై అభిమాన నేతకు హారతి పట్టారు. ఎక్కడి కక్కడే కేక్‌ల కటింగ్‌లు,ఫ్లెక్సీల ఏర్పాట్లు, బాణా సంచా కాలుస్తూ ఊరేగింపులు తీయగా తండోపతండాలుగా నల్లగొండలోని కంచర్ల భూపాల్‌రెడ్డి నివాస గృహానికి తరలివచ్చిన అభిమానులు సర్వమత ప్రార్ధనలు నిర్వహించి అభిమాన నేతను దీవించారు. వారి మధ్యనే ఎమ్మెల్యే కంచర్లకేక్ కటింగ్ చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, అభిమానులు మళ్లీ కంచర్లనే ఎమ్మెల్యే అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మెన్



బండా నరేందర్‌రెడ్డి, మిర్యాలగూడ శాసనసభ్యులు నల్లమోతు భాస్కరరావు, గ్రంథాలయ చైర్మెన్ రేగట్ట మల్లికార్జున్‌రెడ్డి, నల్లగొండ మున్సిపల్ చైర్మెన్ మందడి సైదిరెడ్డి, వైస్ ఛైర్మెన్ అబ్బగోని రమేష్, సీనియర్ నాయకులు బోయపల్లి కృష్ణారెడ్డి, సుంకరి మల్లేష్‌గౌడ్, కటికం సత్తయ్యగౌడ్, మాలే శరణ్యరెడ్డి, ఎంపీపీలు కరీం పాషా, నాగులవంచ విజయలక్ష్మి లింగారావు, పట్టణ పార్టీ అధ్యక్షులు భువనగిరి దేవేందర్, కార్యదర్శి సంధినేని జనార్ధన్ రావు, మండల పార్టీ అధ్యక్షులు దేప వెంకటరెడ్డి, అయితగుని యాదయ్య, పల్‌రెడ్డి రవీందర్‌రెడ్డి, అభిమన్యు శ్రీనివాస్, పలువురు కౌన్సిలర్లు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, సింగిల్ విండో చైర్మెన్‌లు, అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

జీపీ కార్మికుల పెండింగ్ వేతనాలు విడుదల చేయాలి

- సీఐటీయూ జిల్లా అధ్యక్షులు చిన్నపాక లక్ష్మీనారాయణ

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

నల్లగొండ జిల్లా వ్యాప్తంగా అనేక గ్రామ పంచాయతీలలో ఆరు, ఐదు నెలలుగా పెండింగ్‌లో ఉన్న వేతనాలు వెంటనే విడుదల చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు చినపాక లక్ష్మీనారాయణ శుక్రవారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జిల్లాలో 844 గ్రామపంచాయతీలలో మల్టీపర్పస్ వర్కర్స్‌గా విధులు నిర్వహిస్తున్న మూడు వేలకుపైగా కార్మికులకు ఐదు ఆరు నెలలుగా వేతనాలు పెండింగ్ ఉండడంతో కార్మికుల కుటుంబాలు అర్ధాకలతో బతకాల్సిన పరిస్థితి దాపురించిందని ఆవేదన వ్యక్తం చేశారు. పెండింగ్ వేతనాలు విడుదల చేయాలని కలెక్టర్, డీపీఓలకు ఎన్నిసార్లు విన్నవించినా ఫలితం లేకుండా పోయిందని తెలిపారు. జిల్లా అధికార యంత్రాంగం పెండింగ్ వేతనాలు ఇవ్వకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేయాల్సి వస్తుందని హెచ్చరించారు.

రాజకీయాల్లో యువత కీలక పాత్ర పోషించాలి

- డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు రవి నాయక్

నవతెలంగాణ-మిర్యాలగూడ

స్వార్థపూరిత రాజకీయాలను తిప్పి కొట్టాలంటే యువత పెద్ద ఎత్తున రాజకీయాలోకి రావాలని డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు రవినాయక్ పిలుపునిచ్చారు. శుక్రవారం ఆ సంఘం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో దేశంలో ఎన్నికల సమీపిస్తున్న సందర్భంగా వివిధ రాజకీయ పార్టీలు యువతకు రాజకీయాల్లో ప్రాధాన్యత ఇవ్వకుండా ఓటు బ్యాంకుగా వినియోగించుకుంటు గెలిచిన తర్వాత విద్యార్థి, యువకులు ఎదుర్కొంటున్న సమస్యలపై కృషి చేయడంలో విఫలమవుతున్నారు. దేశంలో ప్రజా రాజకీయాల బలోపేతానికి యువతే కీలకమన్నారు. రాజకీయాల్లోకి యువత రావాల్సిన అవసరం ఉందని తెలిపారు. బూర్జివా పార్టీలలో వారసత్వంతో రాజకీయాల్లోకి వస్తున్నారని, దీనివల్ల ఫలితం ఏమి లేదని పేర్కొన్నారు. ప్రస్తుత



రాజకీయ పరిణామాలు యువత పాత్ర, అర్థశాస్త్రం, శాస్త్రీయ ఆలోచనలు, నిరుద్యోగ సమస్య పరిష్కార మార్గాలు, గతి తార్కిక భౌతిక వాదం, జాతీయ ఉద్యమ చరిత్ర లాంటి అంశాలపై అవగాహన పొందాలన్నారు. ఈ సమావేశంలో డివైఎఫ్ఐ జిల్లా నాయకులు వినోద్‌నాయక్, నాగేశ్వరరావు, ఆశీర్వాదం, శివ, కోటి, శ్రీను నాయక్, హనుమంతు, తరుణ్, నరేష్, శంకర్, కనకయ్య, సైదులు తదితరులు పాల్గొన్నారు.

జాతీయ అవార్డు గ్రహీతకు సన్మానం

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

ప్రతిష్టాత్మకమైన జాతీయ ఉత్తమ సినిమా విమర్శకుడిగా పురస్కారం పొందిన నల్లగొండకు చెందిన ప్రముఖ సాహితీవేత్త సంగీత విద్వాంసులు డాక్టర్ ఎం.పురుషోత్తమాచార్యను సృజన సాహితీ సంస్థ, పిల్లలమర్రి పినవీరభద్ర కళాపీఠం, ఉనికి సామాజిక సాంస్కృతిక వేదిక పక్షాన శుక్రవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సృజన సాహితీ సంస్థ అధ్యక్షులు పెరుమాళ్ళ ఆనంద్ మాట్లాడుతూ తెలుగు సాహిత్యంలో అనేక ప్రక్రియలలో పురుషోత్తమాచార్యులు చేసిన కృషి అభినందనీయమన్నారు. కవిగా రచయితగా నాటక కర్తగా బాలసాహితీవేత్తగా పరిశోధకుడిగా విమర్శకుడిగా పురుషోత్తమాచార్యులు బహుముఖీనమైన కృషి చేశారని కొనియాడారు. నాగార్జున ప్రభుత్వ కళాశాల తెలుగుశాఖ అధ్యక్షులు డాక్టర్ తండు కృష్ణ కౌండిన్య మాట్లాడుతూ ఇంతటి ప్రతిష్టాత్మకమైన పురస్కారం నల్లగొండ వాసి అయిన



పురుషోత్తమాచార్యులకు రావడం నల్లగొండకే కాక యావత్తు తెలుగు జాతికి గర్వకారణం అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పిల్లలమర్రి పిర వీరభద్ర, కళాపీఠం అధ్యక్షులు శీల అవిలేను, ఉనికి సామాజిక సాంస్కృతిక వేదిక అధ్యక్షులు బండారు శంకర్, ధర్మ కేతనం సాహిత్య కళాపీఠం అధ్యక్షులు రఘువీర్ ప్రతాప్, రచయితలు సాగర్ల సత్తయ్య డాక్టర్ ఉప్పల పద్మ, మాదగాని శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.



రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు

నవతెలంగాణ-చిట్యాలటౌన్

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి గాయపడిన సంఘటన శుక్రవారం చిట్యాలలో జరిగింది. ఎస్సై రవికుమార్ తెలిపిన వివరాల ప్రకారం...ప్రదీప్ అనే వ్యక్తి బైక్ పై హైదరాబాద్ నుండి విజయవాడ వైపు వెళుతున్న క్రమంలో సాయంత్రం ఐదున్నర గంటల సమయంలో చిట్యాల గ్రామంలోని ఫుడ్ బోర్డ్ వద్దకు వచ్చేసరికి అదే సమయంలో హైదరాబాద్ నుండి విజయవాడ వైపు వెళ్తున్న డీసీఎం డ్రైవర్ అతివేగంగా బైక్ ని వెనుక నుండి ఢీకొట్టగా ప్రదీప్‌కు తీవ్ర గాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం నల్లగొండ గవర్నమెంట్ హాస్పిటల్‌కు తరలించినట్లు ఎస్సై తెలిపారు.



27న మెగా రక్తదానశిబిరం

నవతెలంగాణ-కోదాడరూరల్

పట్టణంలో ఈనెల 27న ప్రెస్‌క్లబ్ జిల్లాఅధ్యక్షులు కారింగుల అంజన్నగౌడ్ జన్మదిన వేడుకలను ఎలక్ట్రానిక్ మీడియా అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిస్తున్నట్టు ఎలక్ట్రానిక్ మీడియా నియోజకవర్గం అధ్యక్షులు పడిశాల రఘు తెలిపారు.అంజన్‌గౌడ్ జన్మదిన వేడుకలను పురస్కరించుకొని 27న ఆదివారం పట్టణంలోని బాలురు ఉన్నత పాఠశాలలో తలసేమియా బాధపడుతున్న వ్యాధిగ్రస్తుల పిల్లలకు మెగా రక్తదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు తెలిపారు.రక్తదానం చేసే దాతలు ఎవరైనా ఉన్నట్లయితే 9701415412, 99857 36962కు సంప్రదించాలని కోరారు.ఈ కార్యక్రమంలో గణేష్, లక్ష్మణ్, గాంధీ, సురేష్, సైదులు, శ్రీకాంత్, పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు .

వికలాంగులకు ఆసరా భరోసా

నవతెలంగాణ-పెన్‌పహాడ్

వికలాంగులకు ఆసరా పెన్షన్‌తో సీఎం కేసీఆర్ భరోసా కల్పించారని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు దొంగరి యుగంధర్ అన్నారు.శుక్రవారం మండలంలోని దోసపహాడ్ గ్రామంలో వికలాంగుల పెన్షన్ ను మూడు నుండి రూ.4 వేలకు పెంచినందుకు కృతజ్ఞతగా సీఎం కేసీఆర్, మంత్రి జగదీశ్‌రెడ్డిల చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దొంగరి సుధాకర్, ఉపసర్పంచ్ కొండేటి రాంబాబు, మేకల శ్రీను, పందిరి సైదులు, వలపట్ల వీరస్వామి, లింగమ్మ, వీరయ్య, మస్తాన్, తదితరులు పాల్గొన్నారు.

జాతీయ దళిత సమ్మేళనం ప్రతినిధిగా కోటగోపి

నవతెలంగాణ-సూర్యాపేట



ఆగస్టు 26,27వ తేదీల్లో హైదరాబాద్‌లోని బేగంపేట ఫీపుల్స్ ప్లాజాలో జరుగనున్న జాతీయ దళితుల సమ్మేళనం ప్రతినిధిగా కేవీపీఎస్ జిల్లా ప్రధానకార్యదర్శి కోట గోపి ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చాక దళితులపై దాడులు, హత్యలు,కులవివక్ష పెరిగిపోయాయన్నారు.దళితుల అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం సరైన ఎజెండా మెనిఫెస్టోలో పెట్టలేదన్నారు.75 ఏండ్ల స్వాతంత్ర్య భారతంలో పాలకులు దళితులను ఓటు బ్యాంకుగా చూశారే తప్ప సాధికారత స్వావలంబన కోసం కృషి చేయలేదన్నారు. రెండు రోజుల పాటు జరిగే ఈ సమ్మేళనంకు 26 రాష్ట్రాల నుండి 80 సంఘాలకు చెందిన 300 మంది ప్రతినిధులు హాజరవుతున్నట్టు తెలిపారు. ఈ సదస్సులో యూజీసీ మాజీ చైర్మెన్ సుఖాధియే తోరట్, హర్యానా కేడర్‌కు చెందిన ఐఏఎస్ అధికారి రాజశేఖర్ ఉంద్రు,తెలంగాణ ఉన్నత విద్యా మండలి చైర్మెన్ లింబాద్రి తదితరులు హాజరౌతున్నారని పేర్కొన్నారు.



ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-మఠంపల్లి

మండలంలోని చౌటపల్లిగ్రామానికి చెందిన సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు దారం నారాయణ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు.శుక్రవారం ఆయన కుటుంబానికి పార్టీ మండల కమిటీ ఆర్థికసాయంగా రూ.11 వేలను అందజేశారు.ఈసందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ నారాయణ మరణం పార్టీకి తీరనిలోటున్నారు.ఈకార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు భూక్యా పాండునాయక్, మండల కార్యదర్శి మాలోత్ బాలునాయక్, సీనియర్ నాయకులు యస్ జగన్మోహన్‌రెడ్డి,మండల కమిటీ సభ్యులు కె.వెంకటరెడ్డి, ఆర్.వాలీ, చల్లా లింగయ్య, వినోద్‌నాయక్,కె.కోటయ్య, పొడిశెట్టి రాము, సీతక్క, రాంబాబు,ఉష తదితరులు పాల్గొన్నారు.



ఎస్సారెస్పీ కాల్వకు బీఎన్‌రెడ్డి పేరు పెట్టాలి

నవతెలంగాణ-నాగారం

శ్రీరాంసాగర్ కాలువకు మాజీ ఎంపీ, తెలంగాణ సాయుధ పోరాటయోధుడు భీంరెడ్డి నర్సింహారెడ్డి పేరును పెట్టాలని ఆయన కూతురు రాజేశ్వరిదేవి అన్నారు. బీఎన్ స్మారకకమిటీ ఆధ్వర్యంలో ఆదివారం మండలపరిధిలోని ప్రగతినగర్ ఎస్సారెస్పీ కాల్వ వద్ద భీంరెడ్డి నర్సింహారెడ్డి స్మృతివనం ఏర్పాటు చేయాలని కోరుతూ ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనసభకు ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు.రజాకార్లకు ఎదురెళ్లి పోరాడిన యోధుడు, భూమికోసం, భుక్తి కోసం, తెలంగాణ ప్రజల విముక్తి కోసం, నైజాం సర్కార్‌కు వ్యతిరేకంగా పోరాడిన మహనీయుడు బీఎన్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బీఎన్ స్మారక కమిటీ అధ్యక్షులు కొత్తగట్టు మల్లయ్య, మల్లు కపోతంరెడ్డి, తాటికొండ సీతయ్య, తన్నీరు రాంబాబు, ఈదుల వీరపాపయ్య, సోమిరెడ్డి, యాదగిరి, కడెం మల్లయ్య సుందర్‌రావు, భిక్షం,కరుణ, రెహిమాన్, సైదులు, కొండల్ తదితరులు పాల్గొన్నారు.

కూర రాజన్న, అమర్‌లనువిడుదల చేయాలి

నవతెలంగాణ-ఆత్మకూర్‌ఎస్

భారత విప్లవోద్యమ నాయకుడు, సీపీఐ(ఎంఎల్) జనశక్తి పార్టీ అగ్ర నేతలు కూర రాజన్న, అమర్‌లతో పాటు మరో నలుగుర్ని నల్లగొండ జిల్లా పోలీసులు కుక్కడం వద్ద అక్రమంగా అరెస్ట్ చేసి డీటీసీకి తరలించినట్టు మీడియా ద్వారా తెలిసింది. వీరిని వెంటనే విడుదల చేయాలని, అరెస్ట్ ను ధ్రువీకరించి కోర్టులో హాజరు పరచాలని ప్రగతిశీల యువజన సంఘం సూర్యాపేట జిల్లా కమిటీ శుక్రవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేస్తుంది.రాజన్నకు అనారోగ్య సమస్యల నేపథ్యంలో వెంటనే మెరుగైన వైద్యం అందించాలని డిమాండ్ చేసింది. లేనిపక్షంలో ఆందోళన కార్యక్రమం నిర్వహిస్తామని హెచ్చరించింది.

శ్రీరామ్ సాగర్ కాల్వకు బీఎన్‌రెడ్డి పేరు నామకరణం చేయాలి

నవతెలంగాణ-తిరుమలగిరి

శ్రీరామ్‌సాగర్ రెండోదశ కాలువకు బీఎన్.రెడ్డి పేరును పెట్టాలని ఎంసీపీఐయూ కేంద్రకమిటీ సభ్యులు వరికుప్పల వెంకన్న ప్రభుత్వాన్ని కోరారు. శుక్రవారం నాగారం మండలం ప్రగతినగర్ సమీపంలోని ఎస్సారెస్పీ కాలువ (బీఎన్‌రెడ్డి స్మారకవనం)వద్ద వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో జరిగిన సదస్సులో ఆయన మాట్లాడారు తెలంగాణ సాయుధ పోరాటంలో బియన్ రెడ్డి సేవలు మరువలేనివన్నారు.ఈ ప్రాంతంలో నిజాం పాలకు వ్యతిరేకంగా సాయుధ ఉద్యమాన్ని నిర్వహించి వారి నుండి ఈ ప్రాంతాన్ని విముక్తి కల్పించిన ఘనత ఆయనకే దక్కిందని చెప్పారు.ఈ కార్యక్రమంలో ఎంసీపీఐయూ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు పుస్కులమట్టయ్య, నల్లగొండ జిల్లా కార్యదర్శి పి.సైదమ్మ, సూర్యాపేట జిల్లా కార్యదర్శి ఎస్‌కె.నజీర్, సీపీఐ జిల్లా నాయకులు ఎల్లాంల యాదగిరి,సీపీఐఎంఎల్ రామచంద్రన్‌వర్గం రాష్ట్ర నాయకులు బుద్దా సత్యనారాయణ, సీపీఐఎంఎల్ ప్రజాపంథా నాయకులు పేర్ల నాగయ్య,బీసీపీ నాయకులు ఎండి రఫీ,నలుగురి రమేష్, లింగంపల్లి ఓంకార్ పాల్గొన్నారు.

రాష్ట్రంలో విద్యకు కేసీఆర్ పెద్దపీట



నవతెలంగాణ-తుంగతుర్తి

తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ప్రభుత్వం విద్యకు పెద్దపీట వేసిందని మన ఊరు మనబడి కార్యక్రమాలతో ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేస్తూ కోట్ల రూపాయల వ్యయంతో పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పిస్తుందని ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిషోర్‌కుమార్ అన్నారు.శుక్రవారం మండలపరిధిలోని వెలుగుపల్లి గ్రామంలో మన ఊరు-మనబడి కార్యక్రమంలో భాగంగా రూ.58 లక్షల నిధులతో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసి మాట్లాడారు.ఈ మేరకు ప్రభుత్వ పాఠశాలల్లో కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా మెరుగైన విద్యా బోధన ఉచిత పాఠ్యపుస్తకాలు అందజేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో జెడ్పీ చైర్‌పర్సన్ దీపిక యుగంధర్‌రావు, ఎంఈఓ బోయిని లింగయ్య,డీసీసీబీ డైరెక్టర్ గుడిపాటి సైదులు, వైస్‌ఎంపీపీ మట్టపల్లి శ్రీశైలంయాదవ్, సర్పంచ్ మామిడి వెంకన్న, మోదాల పరమేష్, ఎంపీటీసీలు లత విజయ్ కుమార్ రెడ్డి ,కవిత తదితరులు పాల్గొన్నారు.

పరిపాలనా సౌలభ్యం ఎంతో సులభతరం

- కార్యాలయాల మార్పులో వేగం పెంచాలి
- డీటీఓ,డీడబ్ల్యూఓ కార్యాలయాలు ప్రారంభం
- కలెక్టర్ ఎస్.వెంకట్రావు

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

జిల్లాలో ఇటీవల రాష్ట్ర ముఖ్యమంత్రిచే కుడకుడలో ప్రారంభించుకున్న నూతన కలెక్టరేట్ ద్వారా అన్ని శాఖలు ఒకే సముదాయంలో ఉంటే ప్రజలకు మెరుగైన సేవలందుతాయని కలెక్టర్ ఎస్.వెంకట్రావు అన్నారు.శుక్రవారం అదనపు కలెక్టర్ రెవెన్యూ ఏ.వెంకట్‌రెడ్డి, డీటీఓ రవికుమార్, డీడబ్ల్యూఓ జ్యోతిపద్మలతో కలిసి కలెక్టరేట్‌లో రూమ్ నెం. జి 6 అలాగే రూమ్ నెం జి.1, జి.12 రూమ్‌లను కలెక్టర్ ప్రారంభించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పరిపాలనా సౌలభ్యంలో భాగంగా ప్రభుత్వ మార్గదర్శకాలకు లోబడి కలెక్టరేట్ సముదాయంలో అన్ని శాఖల ద్వారా మెరుగైన సేవలందిస్తున్నామన్నారు.ఇప్పటికే అన్ని కార్యాలయాలను సంబంధిత శాఖల అధికారులకు మార్చాలని ఆదేశించడంతో కార్యాలయాలను మార్చారన్నారు. నూతనంగా ప్రారంభించుకున్న డీటీఓతో పాటు జిల్లాలోని అన్ని నియోజకవర్గాలలో ఉన్న ఎస్‌టీఓల ద్వారా మెరుగైన సేవలు అందించాలని సూచిస్తూ అధికారులను, అలాగే జిల్లా మహిళ స్త్రీ శిశు సంక్షేమ, వయో వృద్ధుల శాఖ కార్యాలయం జి1, జి



12 లను కలెక్టర్ ప్రారంభించారు. డీడబ్ల్యూఓ కార్యాలయం ద్వారా డివిజన్‌లలో ఉన్న సీడీపీఓ కార్యాలయాల ఆధ్వర్యంలో ప్రతి అంగన్వాడీకేంద్రానికి మెరుగైన సేవలం దించాలని సంబంధిత అధికారులు సిబ్బందిని ఆదేశిస్తూ ఈ సందర్భంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో ఏటీఓలు శ్రీనివాసరావు, అనిల్‌కుమార్, ఎస్‌టీఓలు,సీడీపీఓలు, ఇరు శాఖల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఆశావర్కర్లకు నెలకు రూ.18 వేలివ్వాలి

- రాష్ట్ర అధ్యక్షురాలు జయలక్ష్మీ

నవతెలంగాణ-కోదాడరూరల్

ఆశావర్కర్లకు నెలకు రూ.18 వేల వేతనమివ్వాలని తెలంగాణ ఆశావర్కర్స్ యూనియన్ సీఐటీయూ అనుబంధం రాష్ట్ర అధ్యక్షులు జయలక్ష్మి డిమాండ్ చేశారు.శుక్రవారం పట్టణంలోని ఎమ్మెస్ కళాశాల ఆడిటోరియంలో రాధాకృష్ణ



అధ్యక్షతన నియోజకవర్గం ఆశావర్కర్ల ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆమె మాట్లాడారు.గతంలో ఆశావర్కర్లు 106 రోజులుగా సమ్మె చేశారన్నారు.ఈ సందర్భంగా ప్రభుత్వం రూ.6 వేల వేతనం పెంచిందన్నారు.తర్వాత రూ.6500,మరొకసారి రూ.9300గా మూడు దపాలుగా జీతాలు పెంచి మేము మా ప్రభుత్వం దేశంలో ఏ రాష్ట్రంలో లేని జీతాలు మన తెలంగాణలోనే ఆశాలకు పెంచామని చెప్పి పాలకులు చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు.వీరిపై పనిభారం పెరిగిందని, రోజుకు 12 గంటలు పని చేయిస్తున్నారన్నారు.ఉదయం 6 గంటల నుంచి నైట్ 9 గంటలకు ఏదో ఒక పని చెబుతూ అనేక రకాలుగా పని చేయిస్తున్నారని తెలిపారు.దీంతో ఆశాలకు అనేక రకాలుగా అనారోగ్య సమస్యలు ఉత్పన్నమవుతున్నాయన్నారు.వీటి సాధన కోసం ఆశాలు ఈనెల 26వ తారీఖున తహసీల్దార్ ఆఫీస్ ముందు ధర్నాలు, ఈనెల 29న ఎమ్మెల్యేకు వినతులు, అలాగే ఆశా డే రోజున పీహెచ్‌సీ ముందు ధర్నాలు సెప్టెంబర్ 11న చలో హైదరాబాద్ కమిషనర్ ఆఫీస్ ముందు ధర్నాలను ఆశాలు విజయవంతం చేయాలని కోరారు.అనంతరం నూతన డివిజన్ కమిటీని ఎన్నుకున్నారు.కన్వీనర్‌గా సోమపంగు రాధాకృష్ణ ,కమిటీ సభ్యులుగా 21 మందితో నూతన కమిటీని ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఎం.రాంబాబు,సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు సోమపంగు రాధాకృష్ణ, ఆశాలు భారతమ్మ, పద్మ తదితరులు పాల్గొన్నారు.

సాగర్ ఎడమకాల్వకు నీటిని విడుదల చేయాలి

- నీళ్లులేక ఎండిపోతున్న పొలాలు

నవతెలంగాణ-గరిడేపల్లి

వాన కాలం సీజన్ ప్రారంభం అయి రెండు నెలలు కావస్తుందని, సాగర్ ఆయకట్టు పరిధిలో బోర్లు బావుల కింద నాట్లు పూర్తై నెల పదిహేను రోజులు అయిందని,అయినా నేటికీ సాగర్ ఆయకట్టు రైతులకు సాగుకు ఇంతవరకు నీటిని విడుదల చేయక పోవటం వలన రైతులు ఇబ్బంది పడుతున్నారని, వెంటనే నీటిని విడుదల చేయాలని సీపీఐ(ఎం) మండలకార్యదర్శి ఎస్‌కె.యాకుబ్ డిమాండ్ చేశారు.శుక్రవారం ఆ పార్టీ బృందంతో కలిసి ఎండిపోయిన పంటపొలాలను సందర్శించి మాట్లాడారు. రైతులు అప్పులు చేసి పెట్టుబడులు పెట్టి సాగు చేసిన పంటలు నీళ్ల లేక తమ కళ్ళ ముందే ఎండిపోతుంటే రైతుల గుండెలు తరుక్కుపోతున్నాయన్నారు.నాగార్జునసాగర్ పైన వున్న ప్రాజెక్టులకు భారీగా వరదలు వచ్చి నిండుతున్నాయన్నారు.సాగర్‌కు కూడా పైనుండి నీళ్ల వస్తున్నాయని, ప్రస్తుతం సాగర్ జలాశయంలో 520 అడుగుల నీరు ఉంచుకొని, కనీసం తాగునీటికి కూడా నీరివ్వడం లేదన్నారు.ఉమ్మడి రాష్ట్రంలో 480



అడుగుల నీరున్నప్పుడు కూడా నీటిని విడుదల చేశారన్నారు.ఇప్పుడు విడుదల చేయకపోవడం ఏంటని ప్రశ్నించారు.ఈ కార్యక్రమంలో తుమ్మల సైదయ్య,దోసపాటి భిక్షం, అంజయ్య, రాములు, నర్సయ్య బాలకృష్ణ పాల్గొన్నారు.

వాసవి వనితా క్లబ్ ఆధ్వర్యంలోసామూహిక వరలక్ష్మీ వ్రతాలు



నవతెలంగాణ-నేరేడుచర్ల

శ్రావణమాసం శుక్రవారం వరలక్ష్మి వ్రతం సందర్భంగా వాసవి, వనితా క్లబ్‌ల ఆధ్వర్యంలో స్థానిక అన్నపూర్ణ సమేత విశ్వేశ్వర ఆలయంలో సామూహిక వరలక్ష్మి వ్రతాలను అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఆలయ పూజారి ఉగ్రదండి శివప్రసాద శర్మ మహిళలచే సంప్రదాయ బద్ధంగా పూజా కార్యక్రమాలు జరిపించారు. ఈ సందర్భంగా మహిళలు సొంతంగా తయారు చేసుకుని తీసుకువచ్చిన 108 నైవేద్యాలను అమ్మవారికి సమర్పించారు. స్థానిక వృద్ధాశ్రమానికి 25 కేజీల బియ్యం బ్యాగు తో పాటు ఓ పేదరాలి కి రూ.1000 పెన్షన్ అందజేశారు. మాజీ అధ్యక్షుడు ఊటుకూరు నటరాజు నాగలక్ష్మి వివాహ వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వాసవి,వనిత క్లబ్‌ల అధ్యక్షులు కొత్తలక్ష్మణ్, వీరవల్లి శ్రీలత, ప్రధాన కార్యదర్శులు గజ్జెల కోటేశ్వరరావు, పోలిశెట్టి సంధ్య, కోశాధికారి యాగా భాగ్యలక్ష్మి, సభ్యులు కందిబండ శ్రీనివాసరావు, పాల్వాయి గోపాలకృష్ణ, వీరవల్లి కోటేశ్వరరావు, పోతుగంటి సత్యం,రాచకొండ నాగలక్ష్మి, అనుష, జ్యోతి,పోతుగంటి పద్మ,కొత్తపద్మ,వెంపటి కరుణ, రాజ్యలక్ష్మి, ఇందిర, సువర్ణ, కందిబండ రజిని, అరుణ, లీలరాధిక, ఈగ శ్రీను, అమరలింగం రాచకొండ అంజయ్య, నీలా శ్రీను పాల్గొన్నారు.

వస్తువుల ధరలను అదుపు చేయని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు

నవతెలంగాణ-అర్వపల్లి

రోజురోజుకు పెరుగుతున్న వస్తువుల ధరలను అదుపు చేయలేని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు వ్యతిరేకంగా సెప్టెంబరు ఒకటి నుంచి 7 వరకు జరిగే నిరసన కార్యక్రమాలను జయప్రదం చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు కొలిశెట్టి యాదగిరిరావు విమర్శించారు.మండలకేంద్రంలోని పార్టీ కార్యాలయంలో తుంగతుర్తి నియోజకవర్గం మండల కార్యదర్శుల సమావేశంలో ఆయన మాట్లాడారు.దేశంలో నిత్యావసర వస్తువుల ధరలను అదుపులో చేయలేకపోవడం చేత సామాన్య ప్రజలు అనేక రకాలైన ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వం ఎన్నికల ముందు ఎన్నో నీతి వాక్యాలు తీపి కబుర్లు చెప్పి అధికారంలోకొచ్చిన తర్వాత ప్రజల బాగోగులు పట్టించుకోకుండా కొద్దిమందికి ఉపయోగపడే పథకాలను ప్రవేశపెట్టడం జరుగుతుందన్నారు.దేశంలో ఎక్కువ జనాభాగా ఉన్న పేద మధ్యతరగతి వర్గాలకు ఉపయోగపడే కార్యక్రమాలను చేపట్టాలని తమ పార్టీ మొదటి నుంచి కోరుకుంటుందని ధరలను అదుపు చేసేంతవరకు ప్రభుత్వాలపై ఒత్తిడి తెస్తూ పోరాటాలు కొనసాగిస్తామని తెలిపారు.రాష్ట్రంలో ఇటీవల కురిసిన భారీ వర్షాల



కారణంగా పంట నష్టపోయారన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ కార్యదర్శి వర్గ సభ్యురాలు చెరుకు యాకలక్ష్మి,జిల్లా కమిటీ సభ్యులు బుర్ర శ్రీనివాస్, కందాల శంకర్‌రెడ్డి, పులుసుసత్యం, మండలకార్యదర్శి వజ్జె శ్రీను, కడియంకుమార్, గుమ్మడవెల్లి ఉప్పలయ్య పాల్గొన్నారు.

జర్నలిస్టులకు దళితబంధు, ఇంటి స్థలాలివ్వాలి

నవతెలంగాణ-చివ్వెంల

రాష్ట్రవ్యాప్తంగా అర్హత ఉన్న జర్నలిస్టులకు దళితబంధు, ఇంటి స్థలం,ఇండ్లు ఇవ్వాలని తెలంగాణ మాదిగ జర్నలిస్ట్ ఫోరమ్ వ్యవస్థాపక, రాష్ట్ర అధ్యక్షుడు బూర్గుల నాగేందర్‌మాదిగ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శుక్రవారం హైదరాబాద్ ఉస్మానియా ఆర్ట్స్ కళాశాలలో జరిగిన ముఖ్య నాయకుల సమావేశంలో పాల్గొని మాట్లాడారు.తెలంగాణ ఉద్యమంలో కీలకపాత్ర పోషించిన మాదిగ జర్నలిస్టుల ను గుర్తించాలని కోరారు.గతేడాది హైదరాబాద్‌లో జరిగిన దళిత జరలిస్టుల శిక్షణా తరగతుల సందర్భంగా రాష్ట్ర ఎస్సీ సంక్షేమశాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ జర్నలిస్టులకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు.ఈసందర్భంగా సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు.రాష్ట్ర గౌరవ అధ్యక్షులు పాల్వాయి బాలయ్య,ఉపాధ్యక్షుడు మైలారపు ప్రేమ్‌కుమార్, రాష్ట్ర కార్యదర్శి సుక్క అశోక్, రాష్ట్ర నాయకులు ఒగ్గుసోమన్న, పల్లేటి నాగార్జున, బొల్లికొండ సతీష్, జానీ, బాబు, నర్సయ్య,ఉపేందర్ పాల్గొన్నారు.



అర్హులకు ఇళ్లు మంజూరు చేయిస్తా

నవతెలంగాణ-హుజూర్‌నగర్

పట్టణంలో పేదలకు ఇళ్లు మంజూరు చేయిస్తానని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు.శుక్రవారం పట్టణంలో ఇళ్లు లేని పేదలు తమకు ఇళ్లు మంజూరు చేయాలని ఎమ్మెల్యేను కలిసి విజ్ఞప్తి చేశారు.స్పందించిన ఎమ్మెల్యే మాట్లాడుతూ రామస్వామి గట్టు వద్ద గల ప్రభుత్వ స్థలంలో సర్వే చేయించి అర్హులైన వారికి ఇళ్ల స్థలాలను ఇవ్వడమే కాకుండా ఇళ్లు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

నవతెలంగాణ-పెన్‌పహాడ్

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి దుర్మరణం చెందిన సంఘటన శుక్రవారం చోటుచేసుకుంది.ఎస్ఐ నర్సింగ్ వెంకన్నగౌడ్ తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని నాగులపాటి అన్నారం గ్రామానికి చెందిన పల్ల చిన్నపాపయ్య(54) భార్య వీరమ్మతో కలిసి తన ద్విచక్ర వాహనంపై సూర్యాపేటలో చేపలు అమ్ముకొని తిరిగి ఇంటికి వస్తున్న క్రమంలో మండలంలోని అనంతారం గ్రామశివారులో ద్విచక్ర వాహనానికి కుక్కలు అడ్డురావడంతో వాటిని తప్పించపోయి బండి అదుపుతప్పి కింద పడగా చిన్నపాపయ్య తలకు బలమైన రక్త గాయాలయ్యాయి. కాగా అతనిని మెరుగైన చికిత్స నిమిత్తం హైదరాబాద్ తరలిస్తుండగా మార్గమధ్యలో చనిపోయింది.మృతుని భార్య వీరమ్మ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.



శిశువుల రక్షణపై అవగాహన

నవతెలంగాణ-పెన్‌పహాడ్

శిశువుల రక్షణపై తల్లులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై గడ్డిపల్లి కృషి విజ్ఞానకేంద్రంలో శిక్షణ పొందుతున్న సామాజిక విజ్ఞాన కళాశాల విద్యార్థినులు మండలపరిధిలోని దూపహాడ్‌లో శుక్రవారం అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా శిశువులకు సరైన సమయంలో టీకా వేయించాలని, పిల్లలకు ఆరు నెలల వరకు తల్లిపాలే బిడ్డలకు సురక్షితమన్నారు.తల్లిపాలలో ఉండే పోషకాలు బిడ్డ ఎదుగుదలలో చాలా ముఖ్యమని తెలిపారు.బిడ్డను ఎత్తుకునే సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఆడుకునే పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, నెలసరి సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి తెలిపారు.ఈ కార్యక్రమంలో విద్యార్థినులు భాగ్యశ్రీ, శర్వాణి, మనోగ్న, శ్వేత, దివ్య వైష్ణవి, దీపికారెడ్డి, శివాని, పుష్ప,గ్రామస్తులు మానస, రమ్య, దివ్య, సిరి చందన, ఆర్షియ, సాత్విక, నిఖిల తదితరులు పాల్గొన్నారు.

ఏఐసీసీ ఎలక్షన్ కమిటీకి దరఖాస్తు చేసుకున్న అంజియాదవ్

నవతెలంగాణ-కోదాడరూరల్

గాంధీభవన్‌లో ఏఐసీసీ ఎలక్షన్ కమిటీకి నియోజకవర్గం నుండి ఎమ్మెల్యే అభ్యర్థిగా అంజియాదవ్ శుక్రవారం దరఖాస్తు చేసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాహుల్‌గాంధీ ఈ మధ్యకాలంలో కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు భారత్ జూడో యాత్ర చేసిన సందర్భంలో, కాంగ్రెస్ రాబోయే ఎన్నికలలో తెలంగాణ ఉద్యమకారులకు, యువతకు,బీసీలకు పెద్దపీట వేస్తామని చెప్పారన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకొని కోదాడ కాంగ్రెస్ టికెట్ ఒకయువకుడిగా,విద్యావంతుడిగా,మలిదశ తెలంగాణ ఉద్యమకారుడిగా,ఓయూ జేఏసీ అధ్యక్షులుగా,తెలంగాణ బీసీ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులుగా ఉన్న నాకు కోదాడ కాంగ్రెస్ టికెట్ కేటాయించాలని కోరారు.మన ఊరుకు మన గడపకు మన అంజన్న కార్యక్రమం ద్వారా నియోజకవర్గంలో 42 రోజులు పర్యటించి ప్రజా అభిమానాన్ని చూరగొన్నారు.నియోజకవర్గవ్యాప్తంగా తనకు ప్రజల మద్దతు ఉందని, కాంగ్రెస్ టికెట్ కేటాయిస్తే గెలిచి తీరుతానని తెలిపారు.

దేశానికే ఆదర్శంగా తెలంగాణ సంక్షేమపథకాలు

నవతెలంగాణ-తుంగతుర్తి

ఆసరా అవసరమైన దివ్యాంగులకు అందిస్తున్న మొత్తాన్ని పెంచి సీఎం కేసీఆర్ వారికి మరింత ఆర్థిక భరోసా కల్పించారని బీఆర్ఎస్ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ తెలిపారు.శుక్రవారం నియోజకవర్గ కేంద్రంలోని సిరి ఫంక్షన్‌హాల్‌లో తుంగతుర్తి,నూతనకల్,మద్దిరాల మండలాల వికలాంగులకు పెంచిన పింఛన్ ఉత్తర్వు పత్రాలను అందజేసి మాట్లాడారు. ఈ మేరకు దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా వికలాంగుల సంక్షేమానికి సీఎం కేసీఆర్ కృషి చేస్తున్నారన్నారు.అత్యధిక పింఛన్లు ఇస్తున్న రాష్ట్రంగా, తెలంగాణ రాష్ట్రం, ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తుందన్నారు.తుంగతుర్తి నియోజకవర్గపరిధిలో 3654 మంది వికలాంగులకు నెలకు 1,46,74,464 రూపాయలు కేటాయిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో జెడ్పీ చైర్‌పర్సన్ గుజ్జదీపికాయుగంధర్‌రావు, డీఆర్డీఏ పీడీ కిరణ్‌కుమార్, రజాక్, తుంగతుర్తి ఎంపీపీ గుండగాని కవిత రాములుగౌడ్, నూతనకల్ జెడ్పీటీసీ కందాల దామోదర్‌రెడ్డి, మద్దిరాల ఎంపీపీ గుడ్ల ఉపేంద్ర వెంకన్న, మూడు మండలాల ఎంపీడీవోలు తహసీల్దార్లు పాల్గొన్నారు.



మైనార్టీల అభివృద్ధికి ప్రభుత్వం కృషి

- ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్

నవతెలంగాణ-కోదాడరూరల్

మైనార్టీల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందని శాసనసభ్యులు బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు.శుక్రవారం పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ వ్యాప్తంగా మైనార్టీలకు మంజూరైన రూ.లక్ష ఆర్థికసాయం చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు.మైనార్టీలకు లక్ష రూపాయలు మైనార్టీబంధు ప్రకటించి వారికి జీవనోపాధి కల్పిస్తున్నామన్నారు.మైనారిటీలకు తాను అండగా ఉంటానన్నారు.ఈ కార్యక్రమంలో మైనార్టీ వెల్ఫేర్ జిల్లా ఆఫీసర్ శంకర్, నియోజకవర్గ స్పెషల్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు, ఎంపీపీ చుండూరు వెంకటేశ్వర్లు, మైనార్టీ నాయకులు నయీమ్, నిజాం, లాల్‌మహ్మద్, జలీల్‌అహ్మద్, కౌన్సిలర్లు ఖాజామొయినుద్దీన్, షఫీ, కల్లూరిపద్మజ, కందుల చంద్రశేఖర్, సాదిక్, ఒంటిపులి రమా శ్రీనివాస్, గ్రంథాలయ చైర్మెన్ రహీం, మైనార్టీ వెల్ఫేర్ ఆఫీసర్స్,యువత అధ్యక్షులు ఇమ్రాన్‌ఖాన్, మైనార్టీ సెల్ అధ్యక్షులు తాజుద్దీన్, తదితరులు పాల్గొన్నారు.

కల్యాణలక్ష్మీ చెక్కులు అందజేత



నవతెలంగాణ-తుర్కపల్లి

మండలంలోని వివిధ గ్రామాల్లో 21 కల్యాణ లక్ష్మి చెక్కులను శుక్రవారం ఎంపీపీ భూక్యా సుశీల రవీందర్ నాయక్, జెడ్పి వైస్ చైర్మెన్ ధనావత్ బిక్కు నాయక్ పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పిన్నపురెడ్డి నరేందర్ రెడ్డి, పిఏసిఎస్ చైర్మెన్ సింగిరెడ్డి నరసింహారెడ్డి, మండల పార్టీ సెక్రటరీ జనరల్ సాగర్ల పరమేష్ యాదవ్,ఎంపీటీసీ కోమటిరెడ్డి సంతోష భాస్కర్ రెడ్డి, సర్పంచులు గుగులోతు సురేష్, దుబ్బాల శ్రీనివాస్ రెడ్డి, ధనావత్ నిర్మల ,మాదోతు మంగ్యా, బింగి మీనా, బానోతు బిచ్చు నాయక్, తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో నలుగురికి గాయాలు


నవతెలంగాణ-చౌటుప్పల్‌రూరల్

రోడ్డు ప్రమాదంలో నలుగురికి గాయాలైన సంఘటన శుక్రవారం చౌటుప్పల్ మండలం కైతాపురం వద్ద చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. హైదరాబాద్ నుండి చౌటుప్పల్ కు వస్తున్న బస్సు కైతాపురం స్టేజి వద్ద ఇయూటర్న్ తీసుకుంటున్న లారీని వెనుక నుండి ఢీ కొట్టింది. దీంతో అందులో ప్రయాణిస్తున్న ముగ్గురికి, బస్సు డ్రైవర్ దవురియకు గాయాలయ్యాయి. వెంటనే వారిని చికిత్స నిమిత్తం హైదరాబాద్‌కు తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని సర్కిల్ ఇన్‌స్పెక్టర్ దేవేందర్ తెలిపారు.

ఎంపీకి ప్రజల గోడు పట్టదా!

- మునుగోడుకు నిధుల కేటాయింపుల్లో నిర్లక్ష్యం
- అభివృద్ధి నిధులు ఎక్కడ?

నవతెలంగాణ-సంస్థాన్ నారాయణపురం



భువనగిరి పార్లమెంట్ సభ్యులు కోమట ిరెడ్డి వెంకటరెడ్డికి మునుగోడు నియో జకవర్గ ప్రజల గోడు పట్టదా అని నియోజకవర్గ ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఎంపీగా గెలుపొంది నాలు గేండ్లయినా నియోజకవర్గ సమస్యలను తెలుసు కునేందుకు నియోజకవర్గంలో ఒక్కసారైనా పర్యటించ లేదని ప్రజల ఆరోపిస్తున్నారు.కేంద్ర ప్రభుత్వం నుంచి మంజూరైన అభివృద్ధి నిధులను కేటాయించడం లోను నిర్లక్ష్యం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.నాలుగేళ్ల కాలంలో మునుగోడు నియోజకవర్గ అభివృద్ధికి కేటాయించిన నిధులు ఎన్నో ఆయనే చెప్పాలని ప్రజలు కోరుతున్నారు. అభివృద్ధి నిధులు ఎక్కడ పోతున్నాయని పలువురు ప్రజలు ప్రశ్నిస్తున్నారు. మునుగోడు నియోజకవర్గాన్ని నిర్లక్ష్యం చేయడంలో అంతర్యం ఏమిటని పలువురు ప్రశ్నిస్తున్నారు. మునుగోడు ఉప ఎన్నిక ముందు వరకు తన తమ్ముడు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మునుగోడుకు ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహించారు.అన్న వెంకట్రెడ్డి మునుగోడు నియోజకవర్గంలో పర్యటిస్తే తన గ్రావు ఎక్కడ పడిపోతుందనని రాజగోపాల్ రెడ్డి అన్న వెంకట్రెడ్డిని రానివ్వలేదని చర్చ జరిగింది.మాజీ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కాంట్రాక్టుల కోసం ఎమ్మెల్యే పదవి, కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి బీజేపీలో చేరడంతో మునుగోడు నియోజకవర్గం ప్రజలు, కార్యకర్తలు దిక్కులేని పక్షుల మారారు.

అయినా ఎంపీగా ప్రాతినిధ్యం వహిస్తున్న కోమటిరెడ్డి వెంకటరెడ్డి నియోజకవర్గ ప్రజలకు కార్యకర్తలకు అండగా నిలవకపోవడం పై సర్వత్రా విమర్శలు వ్యక్తమయ్యాయి. భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి గతంలో నల్లగొండ నియోజకవర్గం నుంచి అనేకసార్లు ఎమ్మెల్యేగా గెలుపొందారు. మంత్రిగా,ఎమ్మెల్యే గాను పదవులు చేపట్టి ప్రజలకు సేవలు అందించిన చరిత్ర ఆయనకు ఉంది.ఈయన మునుగోడులో ఏ ఒక్కనాడు ఎన్నికల ప్రచారం కు రాకపోయినా ప్రజలు ఆయన మీద ఉన్న నమ్మకంతో 2019 పార్లమెంట్ ఎన్నికల్లో అప్పటి బీఆర్ఎస్ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ కంటే 4710 ఓట్లు ఎక్కువ వేసి గెలిపించారు.తనకు వచ్చిన మెజార్టీలో 3వ వంతు మెజార్టీని మునుగోడు నియోజకవర్గ ప్రజలే ఇచ్చారు.అత్యధిక మెజార్టీని ఇచ్చిన మునుగోడు నియోజకవర్గం, ప్రజల అభివృద్ధికి అధిక శాతం నిధులు కేటాయించాల్సిన ఎంపీ వెంకటరెడ్డి చేసింది శూన్యమని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి కి భువనగిరి పార్లమెంట్ పరిధిలో 5లక్షలా32వేల795 ఓట్లు రాగా,అధికార పార్టీ అభ్యర్థి బూర నరసయ్య గౌడ్ కు 5లక్షల27వేల576 ఓట్లు వచ్చాయి. కోమటిరెడ్డి వెంకటరెడ్డి బూర నర్సయ్య గౌడ్ పై మొత్తం 5219 ఓట్ల మెజార్టీ సాధించారు.

మునుగోడు లో ఆయా పార్టీలకు పోలైన ఓట్లు			
మండలం	కాంగ్రెస్	బీఆర్ఎస్	కాంగ్రెస్ ఆదిత్యం
1 నారాయణపురం	11913,	11528,	384
2. చౌటుప్పల్.	20754,	18497,	2357
3. మునుగోడు	13 228,	11860,	1368
4. చండూరు	12974,	12763,	211
5. మర్రిగూడెం	10570,	10234,	336
6. నాంపల్లి	10405,	10251,	154
మొత్తం	79843,	75133,	4710

ఇందులో 4710 ఓట్లు మునుగోడు నియోజకవర్గం నుంచి ఆధిక్యత కలిగి ఉన్నారు.అయినా ఎంపీ వెంకట్ రెడ్డి మునుగోడు నియోజకవర్గం ప్రజలను పట్టించుకోకపోవడం, అభివృద్ధి నిధులను కేటాయించక పోవడం పట్ల పార్టీ కార్యకర్తలు, ప్రజలు సర్వత్ర ఆందోళన చెందుతున్నారు. ఎట్లాంటి సాగునీటి వనరులు లేని మునుగోడు నియోజకవర్గ ప్రజలను ఆదుకోవడంలో ఎంపీగా వెంకట్ రెడ్డి పూర్తిగా విఫలం చెందినట్లు విమర్శలు వినిపిస్తున్నాయి. మునుగోడు నియోజకవర్గ ప్రజలకు సాగునీరు అందించేందుకు నిర్మించ తలపెట్టిన పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుకు జాతీయ హోదా తీసుకురావడంలోనూ, నక్కలగండి ఎత్తిపోతల పథకం పూర్తి చేయాలని ప్రశ్నించడంలోనూ పూర్తిగా విఫలం చెందినట్లు ఆరోపణలు ఉన్నాయి.2019 పార్లమెంటు ఎన్నికల సందర్భంగా ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలోనూ వెంకటరెడ్డి పూర్తిగా విఫలం చెందినట్లు ప్రజలు ఆరోపిస్తున్నారు.ఇప్పటికైనా ఎంపీ వెంకటరెడ్డి ప్రజల పక్షాన పోరాడి సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేయించాలని, మునుగోడు అభివృద్ధికి నిధులు కేటాయించాలని ప్రజలు,ఓటర్లు కోరుతున్నారు.

ప్రజల సహకారంతో...
మొక్కలు నాటే కార్యక్రమాన్ని పూర్తి చేయాలి

- కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి

నవతెలంగాణ-భువనగిరిరూరల్



ప్రజాప్రతినిధుల సహకారంతో, ప్రజల భాగస్వామ్యంతో 4 లక్షల మొక్కలు నాటే కార్యక్రమాన్ని పక్కా ప్రణాళికతో పండుగ వాతావరణంలో శనివారం విజయవంతంగా పూర్తి చేయాలని కలెక్టర్ టి.వినయ కృష్ణారెడ్డి అధి కారులను ఆదేశించారు. శనివారం జిల్లాలోని 421 గ్రామ పంచా యతీలు, 104 మున్సిపల్ వార్డులలో 4 లక్షల మొక్కలు నాటే కార్యక్రమ ఏర్పాట్లపై కలెక్టర్ మండలాల వారీగా సంబంధిత అధికారులతో సమీక్షిస్తూ దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన పలు సూచనలు చేస్తూ స్వతంత్ర భారత వజ్రోత్సవాల ముగింపు కార్యక్రమంలో భాగంగా రేపు రాష్ట్ర వ్యాప్తంగా కోటి మొక్కలు నాటుతున్న సందర్భంగా జిల్లాకు కేటాయించిన 4 లక్షల మొక్కలు నాటే కార్యక్రమాన్ని స్థానిక ప్రజాప్రతినిధుల సహకారంతో, ప్రజల భాగస్వామ్యంతో పండుగ వాతావరణంలో విజయవంతంగా పూర్తి చేయాలని తెలిపారు. ప్రతి గ్రామపంచాయతీ, మున్సిపల్ వార్డులో 750 మొక్కలు నాటాలని, అందుకు సంబంధించిన గుంతలు తీయించి, నీటి ట్యాంకర్లతో సిద్ధంగా వుండాలని, మొక్కలు నాటేందుకు కావలసిన ఎరువులు, సుతిలి, ట్రీ గార్డులు, తదితర ఏర్పాట్లు పూర్తి చేసుకోవాలని ఆదేశించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన హరితహారం కార్యక్రమంలో పాల్గొనడం అందరి బాధ్యత అన్నారు. మొక్కలు నాటే కార్యక్రమంలో ప్రజాప్రతినిధులతో పాటు హరితహారం కమిటీ సభ్యులను, స్వయం సహాయక, మెప్మా సంఘాల మహిళలను, అంగన్వాడీ, ఆశా తదితర సిబ్బందిని, స్పెషల్ ఆఫీసర్లు తమ శాఖల సిబ్బందిని సంబంధిత లోకేషన్లలో పాల్గొనేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ టెలికాన్ఫరెన్స్‌లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జి.వీరారెడ్డి, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి సి.హెచ్. కృష్ణారెడ్డి, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి నాగిరెడ్డి, జిల్లా అటవీ అధికారి పద్మజారాణి, జిల్లా పంచాయితీ అధికారి సునంద, మండల స్పెషల్ ఆఫీసర్స్, మున్సిపల్ కమిషనర్లు, మండల అభివృద్ధి అధికారులు, మండల పంచాయతీ అధికారులు, డీపీఎంలు, ఏపీఎంలు పాల్గొన్నారు.

అర్హులందరికీ గృహలక్ష్మి పథకం అందించాలి

- సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ కొండమడుగు నర్సింహ

నవతెలంగాణ-భువనగిరి



అర్హత కలిగి గృహలక్ష్మి పథకం కోసం దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరిని గ్రామ సభల ద్వారా ఎంపిక చేసి వారందరికీ ఇంటి నిర్మాణానికి రూ.5లక్షలు ఇవ్వాలని సీపీఐ(ఎం)రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక సుందరయ్య భవన్ లో ఆ పార్టీ మండల కార్యదర్శివర్గ సమావేశం అన్నంపట్ల కృష్ణ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన పథకాలు గృహలక్ష్మి, దళిత బంధు, బీసీలకు, మైనార్టీలకు లక్ష రూపాయలు ఆర్థిక సహాయం లాంటివి గ్రామ సభలు పెట్టి ఆ సభల్లో నిజమైన పేదలను, లబ్ధిదారులను ఎంపిక చేయాలని కోరారు. అనేకమంది పేదలు నూతన రేషన్ కార్డు కోసం ఎదురుచూస్తున్నానని వారందరికీ వెంటనే నూతన రేషన్ కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అర్హత ఉండి వివిధ కారణాల చేత ఆగిపోయిన పెన్షన్లను పునరుద్ధరించాలని, ఇంకా అర్హత ఉన్న వారందరికీ అన్ని రకాల పెన్షన్స్ ఇవ్వాలని కోరారు. వచ్చే నెల 1 నుండి 7 తేదీ వరకు బీజేపీ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలకు జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో నిరసన కార్యక్రమాలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో మండల పార్టీ కార్యదర్శి దయ్యాల నర్సింహ్మ , మండల కార్యదర్శి వర్గ సభ్యులు ఎదునూరి మల్లేష్, పల్లెర్ల అంజయ్య, కొండ అశోక్, కొండమడుగు నాగమణి పాల్గొన్నారు.

ఏఎన్ఎంలను పర్మినెంట్ చేయాలి

- సీఐటీయూ జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం

నవతెలంగాణ-భువనగిరిరూరల్



వైద్య ఆరోగ్య శాఖలో కాంట్రాక్ట్ పద్ధతిలో పనిచేస్తున్న ఎఎన్ఎంలను పర్మినెంట్ చేయాలని సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్స్ జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయం ముందు వైద్య , ఆరోగ్య శాఖలో కాంట్రాక్ట్ పద్ధతిలో పనిచేస్తున్న వైద్య సిబ్బంది గత 21 రోజులుగా కొనసాగిస్తున్న సమ్మె శిబిరాన్ని సందర్శించి, వైద్య సిబ్బంది చేపట్టిన ఆందోళన పోరాటాలకు సంపూర్ణ మద్దతును తెలియజేసి మాట్లాడారు. సీఐటీయూ అధ్వర్యంలో డి హెచ్ కార్యాలయం ముందు , వైద్య ,ఆరోగ్య శాఖ మంత్రి ఇంటి ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 20ఏండ్లకుపైగా పనిచేస్తున్న ఏఎన్ఎంలు ఉన్నారని తక్షణమే అందరినీ పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించక పోతే సమ్మె ను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి బోడ భాగ్య,యూనియన్ జిల్లా నాయకురాలు దనమ్మ కవిత, నిర్మల, మమత, మాధవి, జయశ్రీ, నాగజ్యోతి, జానకిలు పాల్గొన్నారు.



డంపింగ్‌యార్డు ఎత్తివేయాలి : ఎస్ఎఫ్ఐ

నవతెలంగాణ-యాదగిరిగుట్ట

యాదగిరిగుట్ట పట్టణ కేంద్రం బీసీ కాలనిలోనీ ప్రభుత్వ హాస్టల్ పక్కన ఉన్న డంపింగ్ యార్డ్ ఎత్తివేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వనం రాజు కోరారు. శుక్రవారం పట్టణ కేంద్రంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో స్థానిక మున్సిపల్ కమిషనర్ బాలకృష్ణకి డంపింగ్ యార్డ్ ఎత్తివేయాలని వినతిపత్రం అందజేశారు..ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ హాస్టల్లో ఉన్న విద్యార్థులను కాపాడాల్సిన ప్రభుత్వం నేడు అనారోగ్యాలకు గురి చేస్తున్నదన్నారు.. హాస్టల్ పక్కనే డంపింగ్ యార్డ్ ఉండడం వలన పలుమార్లు అధికారులు దృష్టి తీసుకుపోయిన నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారన్నారు..డంపింగ్ యార్డ్ ను ఎత్తివేయాకపోతే ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో తిరుగుబాటు చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా సహాయ కార్యదర్శి చింతల శివ, యాదగిరిగుట్ట పట్టణ నాయకులు సోమేశ్, దినేష్, గణేష్, కార్తీక్, అకిరా నందన్, రమేష్ లు పాల్గొన్నారు.

మునుగోడు ప్రజలు రాజగోపాల్‌రెడ్డిని ఎర్రగడ్డ హాస్పిటల్‌కు తరలిస్తారు

- ఎమ్మెల్యే కూసుకుంట్లప్రభాకర్‌రెడ్డి

నవతెలంగాణ-చౌటుప్పల్



ఒక్క కొబ్బరికాయ కొడితే వంద పనులు చేస్తానని చెప్పి మాట తప్పిన మునుగోడు మాజీ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డిని మునుగోడు నియోజకవర్గ ప్రజలు రానున్న రోజుల్లో ఎర్రగడ్డ ఆసుపత్రికి తరలిస్తారని మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం చౌటుప్పల్ పట్టణకేంద్రంలో ఆయన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. రాజగోపాల్‌రెడ్డి మునుగోడు ఉప ఎన్నికల్లో ఓడిపోతే రాజకీయ సన్యాసం తీసుకుంటానని చెప్పి తిరిగి మళ్లీ ధర్నాలు ఎందుకు చేస్తున్నాడని ఎద్దేవాచేశారు. ఏ పార్టీలో ఉండాలో అనే స్పష్టత లేకుండా కేవలం ఎన్నికల సమయంలో వచ్చి సంక్రాంతికి వచ్చే గంగిరెద్దులు ఆడించే వారిలాగా వస్తాడని విమర్శించారు. 2018 ఎన్నికల్లో తాను ఓడినా నిత్యం ప్రజల్లో ఉన్నానని తెలిపారు. ఉప ఎన్నికల్లో గెలిచిన తర్వాత కూడా ప్రజల్లో ఉండి అనేక సమస్యలను పరిష్కరించి అభివృద్ధి చేస్తున్నానన్నారు. ఉప ఎన్నిక తర్వాత మునుగోడు నియోజకవర్గం ఎంత అభివృద్ధి చెందిందో కనిపించడం లేదా అన్నారు. రాజగోపాల్‌రెడ్డిని ఉప ఎన్నికల్లో బొంద పెట్టినట్టే రానున్న ఎన్నికల్లో నిలబడితే ప్రజలు ఖచ్చితంగా బొంద పెట్టేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. ఈ సమావేశంలో జిల్లా పరిషత్తు చైర్మన్ ఎలిమినేటి సందీప్‌రెడ్డి, మున్సిపల్, సింగిల్‌విండో ఛైర్మన్లు వెన్‌రెడ్డి రాజు, చింతల దామోదర్‌రెడ్డి, కౌన్సిలర్లు బండమీది మల్లేశం, సుల్తాన్ రాజు, కోరగోని లింగస్వామి, ఎమ్‌డి.బాబాషరీఫ్, ఆలె నాగరాజు ఉన్నారు.



ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిక

నవతెలంగాణ-మోత్కూరు

మోత్కూరు మండలం ముశిపట్ల గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు బుశిపాక నాగరాజు, ప్రదీప్, దిలీప్, మహేష్, సతీష్తో పాలు పలువురునాయకులు శుక్రవారం తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిశోర్ కుమార్ సమక్షంలో బీఆర్ఎస్ లో చేరారు. ఈ సందర్భంగా ఆయన వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పని చేసి పార్టీ బలోపేతంతో పాటు రానున్న ఎన్నికల్లో గెలుపు కోసం పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పొన్నెబోయిన రమేష్, మార్కెట్ మాజీ చైర్మన్ కొణతం యాకూబ్ రెడ్డి, రైతుబంధు సమితి మండల అధ్యక్షుడుకొండా సోమల్లు, నాయకులు పైళ్ల దయాకర్ రెడ్డి, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు రాంపాక నాగయ్య, గ్రామశాఖ అధ్యక్షుడు నేర్లకంటి మత్స్యగిరి,పైళ్ల వెంకట్ రెడ్డి, కూరెళ్ల దాస్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

కస్తూరి ఫౌండేషన్ సభ్యులు చిరంజీవికి సన్మానం

నవతెలంగాణ-వలిగొండ రూరల్

మండలపరిధిలోని లోతుకుంటలో గల కస్తూరి బా బాలికల పాఠశాల అభివృద్ధికి, విద్యార్థుల సౌకర్యార్థం కస్తూరి ఫౌండేషన్ చైర్మెన్ చరణ్ సౌజన్యంతో 4 లక్షల 25వేల రూపాయల విలువ గల స్టేషనరీ బుక్స్ ,బ్యాగులు,స్టడీ మెటీరియల్స్, ఇన్వర్టర్, బోరు మోటర్ ప్రధానోపాధ్యాయులకు అందజేశారు. ఆర్థిక సాయం అందజేసిన ఫౌండేషన్ సభ్యులు చిరంజీవిని పాఠశాల ఉపాధ్యాయులు శుక్రవారం శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భముగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత చదువులు చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలని అయన అన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ రాచకొండ బచ్చయ్య,రాచకొండ కృష్ణ, శైలజ, చిరంజీవి, రామకృష్ణ, మహేష్, శివరంజని,హారిక, జయకుమారి, మాదవి, కల్పన తదితరులు పాల్గొన్నారు.

ముదిరాజ్‌లను బీసీ-డి నుండి బీసీ-ఏకి మార్చాలి

నవతెలంగాణ-ఆలేరురూరల్

తెలంగాణ రాష్ట్రంలో ముదిరాజులను రిజర్వేషన్ ప్రకారం బీసీ-డి నుండి బీసీ-ఏకి మార్చాలని మేప జిల్లా అధ్యక్షులు గుర్రాల బాలకృష్ణ కొలనుపాకలో శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. వఎన్నికల లోపుగా రిజర్వేషన్ల అంశాన్ని ప్రభుత్వం తీర్చాలని మేప రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో హనుమకొండ ఏకశిలా పార్కు దగ్గర ఈ నెల 27న నిర్వహించిన శాంతియుత నిరాహార దీక్షకు ప్రతి గ్రామం నుండి ముదిరాజు సంఘ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

ఆలేరు సీటుకు అప్లికేషన్లు దాఖలు

నవతెలంగాణ-బొమ్మలరామారం

అసెంబ్లీకి ఎన్నికల్లో పోటీ చేయడానికి యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉత్సాహం చూపుతున్నారు.తమకు అవకాశం కల్పించాలంటూ అదిష్టానాన్ని కోరుతున్నారు. దరఖాస్తులు చేసినందుకు పెద్ద సంఖ్యలో గాంధీభవన్ బాట పడుతున్నారు.ఆలేరు అసెంబ్లీకి పోటీ చేసేందుకు కాంగ్రెస్ పార్టీ తరఫున శుక్రవారం బొమ్మలరామారం మండల మాజీ సింగిల్ విండో చైర్మన్ మోకు మధుసూధన్ రెడ్డి అప్లికేషన్లు దాఖలు చేశారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు సింగిర్తి మల్లేశం, వర్కింగ్ ప్రెసిడెంట్ ఆగం రెడ్డి, మహిళా అధ్యక్షురాలు దనావత్ సునీత రవీందర్ నాయక్, పీఏసీఎస్ మాజీ డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, ఈదులకంటి సురేందర్ రెడ్డి పాల్గొన్నారు.

ఆలేరులో సునీత గెలుపు ఖాయం

నవతెలంగాణ-ఆలేరుటౌన్



ఆలేరు నియోజకవర్గంలో టిఆర్ఎస్ అభ్యర్థి గొంగిడి సునీత మూడోసారి ఎమ్మెల్యే గెలుపొందడం ఖాయమని మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ పోరెడ్డి శ్రీనివాస్ అన్నారు. పట్టణంలో శుక్రవారం పురపాలక సంఘం చైర్మన్ వస్పరి శంకరయ్యతో కలిసి ఆయన మాట్లాడారు.కెసిఆర్ ప్రభుత్వం అధికారంలోకి వస్తుందన్నారు. ఈ ప్రభుత్వంలో ఎమ్మెల్యే గొంగిడి సునీతకు మంత్రి పదవి తప్పకుండా దక్కుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ డైరెక్టర్ పాశికంటి శ్రీనివాస్, టిఆర్ఎస్ సభ్యులు కె. అశోక్, జూక ంటి ఉప్పలయ్య, దయ్యాల సంపత్ , నంద. ఐలయ్య, కామిటికారి అశోక్ , మహ మూద్, భరత్ మడి శెట్టి హేమేందర్, మాధవ్, రామూర్తి ,యాట శివ,బొడ్డు భరత్ , కళ్యాణ్, అందె భరత్,చింటూ, శ్రావణ్, కిరణ్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



ఎన్డీసీసీ బ్యాంక్ డిజిటల్ సేవలు సద్వినియోగం చేసుకోవాలి

- బ్రాంచి మేనేజర్ రవీందర్‌కుమార్

నవతెలంగాణ-రామన్నపేట

నల్లగొండ జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా పూర్తిస్థాయిలో అన్ని బ్రాంచులు కంప్యూటర్ ఈ కరణ పూర్తిచేసుకుని డిజిటల్ సేవలు అందించడానికి సిద్ధమైందని ఖాతాదారులందరూ ఈ సేవలను సద్విని చేసుకోవాలని బ్రాంచ్ మేనేజర్ రవీందర్ కుమార్ కోరారు. శుక్రవారం పిఎసిఎస్ చైర్మన్ నంద్యాల భిక్షం రెడ్డి కార్యవర్గంతో కలిసి కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖాతాదారులందరూ ఏటీఎం కార్డులను తీసుకోవాలని దీని ద్వారా మొబైల్ బ్యాంకింగ్ సేవలు కూడా అందుతాయని ఆయన తెలిపారు. డిపాజిట్లపై అత్యధిక వడ్డీ అందించడంతోపాటు బ్యాంకు వివిధ రకాల రుణ సదుపాయాలను తక్కువ వడ్డీతో అందిస్తుందన్నారు. పది నిమిషాలలో బంగారం పై లోన్లు ఇవ్వడంతో పాటు అప్పు తీర్చిన వెంటనే పది నిమిషాలలో బంగారం తిరిగి ఇస్తామన్నారు. వ్యవసాయదారులకు స్వల్పకాలిక దీర్ఘకాలిక రుణాలు అందిస్తున్నామన్నారు. వ్యవసాయ యంత్ర పరికరాలను, పాల ఉత్పత్తికి పశువులపై కూడా రుణ సదుపాయం ఉందన్నారు. విద్య రుణాలను కూడా అందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ అంబటి ఉపేంద్రా రవీందర్ రెడ్డి, డైరెక్టర్లు పిట్ట రాంరెడ్డి, నాగు అంజయ్య, నక్క యాదయ్య, కొమ్ము అంజమ్మ అంజయ్య, గంగుల కొండల్ రెడ్డి, సిబ్బంది తదితరులు ఉన్నారు.

కొనసాగుతున్న మండల సాధన దీక్షలు

నవతెలంగాణ- వలిగొండరూరల్

వలిగొండ మండలం నుంచి వేములకొండను నూతన మండలంగా ఏర్పాటు చేయవలెనని అఖిలపక్షాల ఆధ్వర్యంలో చేపట్టిన నిరసన దీక్ష కార్యక్రమము లు నేటికి 399 రోజులు చేరుకున్నాయి. మండలానికి కావలసిన అన్ని అర్హతలు గల వేములకొండను మండలంగా ప్రకటించాలని అఖిలపక్షాల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్షాల నాయకులు, ప్రజా ప్రతినిధులు, యువకులు, మహిళలు పాల్గొన్నారు.

కాంగ్రెస్ టికెట్ కోసం క్యూ కడుతున్న ఆశావాహులు

నవతెలంగాణ-భువనగిరి

జిల్లాలోని భువనగిరి ఆలేరు నియోజకవర్గం లో కాంగ్రెస్ అభ్యర్థులుగా పోటీ చేయడానికి పలువురు దరఖాస్తులు చేసుకున్నారు ఎక్సైజ్ వేలంపాటలో దరఖాస్తుల ధరావత్ మాదిరిగా కాంగ్రెస్ పార్టీలో దరఖాస్తు ధరావత్ చేయడంతో ఈ నెలలో డీడీలు చాలామంది తీశారు. భువనగిరి ఆలేరు నియోజకవర్గం నుండి సుమారుగా 15 చొప్పున 30 దరఖాస్తులు అందినట్లు సమాచారం రూ. 7 లక్షలా 50 వేలు పోటీ చేసే ఆశావాహుల నుండి నగదు రాష్ట్ర పార్టీకి వచ్చినట్లు తెలిసింది. దరఖాస్తు చేసిన వారిలో జిల్లా వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీలో ఉన్నవాళ్ల పేర్లు ఇలా ఉన్నాయి. యాదాద్రి భువనగిరి జిల్లా లోని భువనగిరి నియోజకవర్గం -94 కాంగ్రెస్ టికెట్ కోసం ఆశావాహులు క్యూపడుతున్నారు. డీసీసీ మాజీ అధ్యక్షులు కుంభ అనిల్ కుమార్ రెడ్డి పార్టీ మారి బి ఆర్ ఎస్ లో చేరడంతో పలువురు సీటు కోసం ప్రయత్నాలు చేస్తున్నారు. పీసీసీ ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్, పీసీసీ సభ్యులు తంగళ్ళపల్లి రవికుమార్, జడ్పీ మాజీ చైర్మన్ కసిరెడ్డి నారాయణరెడ్డి, పచ్చిమట్ల శివరాజ్ గౌడ్, పంజాల రామాంజనేయులు, గౌడ్, బర్రె జహంగీర్, వాకిటి అనంతరెడ్డి దరఖాస్తు చేసుకున్నారు. వీరితోపాటు నియోజకవర్గానికి పోటీ చేయడానికి మాజీ ఎమ్మెల్యే బిజెపి నేత కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి గిత్త బాలకృష్ణారెడ్డి చింతల వెంకటేశ్వర్ రెడ్డిలు తమ ప్రయత్నాలు చేస్తున్నారు టికెట్ ఇస్తే వాళ్ళు పార్టీలో చేరే అవకాశం ఉంది అందులో భాగంగా రాష్ట్ర జాతీయ నాయకులతో వారు మంతనాలు జరుపుతున్నారు. ఆలేరు నియోజకవర్గంలో మాజీ ఎమ్మెల్యే ప్రస్తుత జడ్పిటిసి కుడుదుల నగేష్, ఆలేరు నియోజకవర్గ ఇన్చార్జి బీర్ల ఐలయ్య, కల్లూరి రామచంద్రారెడ్డి, డిసిసి అధ్యక్షులు ఆడెపు సంజీవరెడ్డి, బండ్రు శోభారాణి, గంధ మల్ల అశోక్, జనగాం ఉపేందర్ రెడ్డి ఆలేరు నియోజకవర్గం-97 కాంగ్రెస్ అభ్యర్థిగా బి ఫాం ఇవ్వాలని దరఖాస్తు చేసుకున్నారు.

ఈశా గ్రామోత్సవం

నవతెలంగాణ-భువనగిరి

యాదాద్రి భువనగిరి జిల్లాలో బాలుర ప్రభుత్వ జూనియర్ కళాశాల గ్రౌండ్‌లో ఈ నెల 26,27 తేదీల్లో ఈశా ఫౌండేషన్ వారు ఈశా గ్రామోత్సవం క్రీడలను నిర్వహిస్తున్నారని జిల్లా యువజన, క్రీడల అధికారి కే.ధనంజనేయులు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ క్రీడలు పురుషుల కోసం వాలీబాల్, మహిళల కోసం త్రోబాల్ గ్రామీణ ఆటలు సాంప్రదాయ కళలు ఏర్పాటు చేశామన్నారు. ఈ క్రీడలలో ప్రతీ స్థాయిలో మొదటి నాలుగు స్థానాల్లో నిలిచిన జెట్లకు మెరిట్ సర్టిఫికెట్, నగదు బహుమానం అందజేస్తామన్నారు. మొదటి రెండు జట్లకు ట్రోఫీ , ఫైనల్ ఈవెంట్ ఈ ఏడాది సెప్టెంబర్ 23న ఈశా యోగా సెంటర్, కోయంబత్తూరులోని ఆదియోగి వద్ద జరగనున్నదన్నారు. విజేత జట్లకు నగదు బహుమతులు - వాలీబాల్ (పురుషులు): రూ. 5 లక్షలు, త్రోబాల్ (మహిళలు): రూ. 2 లక్షలు. మొత్తంగా 55 లక్షలకు పైగా నగదు బహుమతులను అందజేయనున్నారు. రిజిస్ట్రేషన్లు ఆన్‌లైన్‌లో చేసుకోవాలన్నారు. మరింత సమాచారం కోసం: 83000 30999ను సంప్రదించాలని కోరారు.

ముందస్తు అరెస్టులు సరికాదు

నవతెలంగాణ-చింతలపాలెం

ముందస్తు అరెస్టులు సరికాదని బీజేపీ జిల్లా అధికారి ప్రతినిధి పత్తిపాటి విజయ్ అన్నారు.శుక్రవారం ఆయన మాట్లాడారు.రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదలకు డబుల్ బెడ్ రూమ్ అందించాలని డిమాండ్ చేస్తూ ఆ పార్టీ రాష్ట్ర శాఖ పిలుపుమేరకు సూర్యాపేట జిల్లా అధ్యక్షులు బొబ్బ భాగ్యరెడ్డి ఆధ్వర్యంలో కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమానికి బయలుదేరిన భారతీయ జనతా పార్టీ కార్యకర్తలను అరెస్టు చేశారన్నారు.అరెస్టయిన వారిలో బీజేపీ మండల అధ్యక్షులు లింగరాజు, భాగ్యరాజు ఉన్నారు.

తుంగతుర్తి కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా దరఖాస్తు చేసిన అంబేద్కర్

నవతెలంగాణ-తిరుమలగిరి

గాంధీభవన్‌లో శుక్రవారం తుంగతుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పక్షాన టికెట్ కోసం ఎన్ఎస్‌యూఐ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు కందుకూరి అంబేద్కర్ దరఖాస్తు చేసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన శుక్రవారం మాట్లాడుతూ సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజకవర్గ వ్యాప్తంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా నిరంతరం పోరాటం చేస్తూ యువ గొంతుకగా పనిచేస్తున్న నాకు ఎమ్మెల్యేగా పోటీ చేయడానికి అన్ని అర్హతలు ఉన్నందున అధిష్టానం అవకాశం కల్పిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండలఅధ్యక్షులు ఎలిసోజు నరేశ్, కాంగ్రెస్ జిల్లా నాయకులు కందుకూరి సోమయ్య, కాంగ్రెస్ మండల కార్య నిర్వాహక అధ్యక్షులు జుమిలాల్,కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు పేరాల వీరేష్, కౌన్సిలర్ భాస్కర్, ఎన్ఎస్‌యూఐ నియోజకవర్గ అధ్యక్షులు ప్రవీణ్, నియోజకవర్గ కార్యనిర్వాహకఅధ్యక్షుడు పొన్నాలసృజన్,యూత్ కాంగ్రెస్ మండలఅధ్యక్షుడు కుర్ర శ్రీనివాస్‌యాదవ్,రాజశేఖర్, ఎన్ఎస్‌యూఐ జిల్లా నాయకులు పేరాల నరేష్,సంతోష్,గణేష్ ముదిరాజ్,యశ్వంత్,వెంకటేష్, అందీప్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వభూమిలో హద్దులు నాటాలి

నవతెలంగాణ-భువనగిరిరూరల్

భువనగిరి మండలంలోని వడపర్తి గ్రామంలో సర్వేనెంబర్ 126 లో ఉన్న ప్రభుత్వ భూమి అన్యాక్రాంతం కాకుండా ప్రభుత్వ స్థలాన్ని హద్దులు గుర్తించి ఎకరం భూమిని కాపాడాలని కోరుతూ వడపర్తి సర్పంచ్ ఎలిమినేట్ కృష్ణారెడ్డి శుక్రవారం స్థానిక ఎమ్మార్వో కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ సర్వేనెంబర్ 126 లో ఒక ఎకరం ప్రభుత్వ భూమికి హద్దులు బాండీస్ గుర్తించి కాపాడాలని కోరారు. మన్నెవారి పంపు గ్రామం నుంచి వనపర్తి హనుమాన్ గుడి వరకు రోడ్డు వెయాలని, ప్రభుత్వ బాటని తీసి గ్రామస్తులు నడిచే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నరసింహ, నరసింహ, రవీందర్ రెడ్డి, మల్లయ్య, ఇత్తారి కృష్ణ, ఆనంద్, మహేష్ , రమేష్ పసర్ బాబా పాల్గొన్నారు.

బీసీలకు చట్ట సభల్లో రిజర్వేషన్లు కల్పించాలి

నవతెలంగాణ-భువనగిరిరూరల్

బీసీలకు చట్టసభల్లో రిజర్వేషన్లు కల్పించాలని, బీపీ మండల్ ఆశయాలను సాధించాలని ఓయూ జేఏసీ చైర్మెన్, బీఆర్ఎస్‌వీ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ తోట్ల స్వామి యాదవ్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలో బీసీ రాజకీయ చైతన్య వేదిక ఆధ్వర్యంలో బీపీ మండల్ జయంతి ఉత్సవ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో జన గణన చేపట్టి, కుల గణన చేసి బీసీలకు రిజర్వేషన్ కల్పించాలని కోరారు. బీపీమండల్ బీసీలకు రిజర్వేషన్ కల్పించడం కోసం ఆయన ముఖ్యమంత్రి , ఎమ్మెల్యే పదవిని త్యాగం చేశారని ఆయన సేవలను కొనియాడారు. బీపీమండల్ విగ్రహాన్ని జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో సభ అధ్యక్షులు మామిడాల కిరణ్, శ్రీకృష్ణ యాదవ సంఘం జిల్లా అధ్యక్షులు పుట్టా వీరేష్ యాదవ్, వివిధ సంఘాల నాయకులు మిర్యాల శ్రీనివాస్, బేల్లీ చంద్రశేఖర్, గుండెబోయిన సురేష్ యాదవ్, అవిశెట్టి రమేష్ యాదవ్, కొడారి వెంకటేష్, సింహాద్రి , రమేష్, ఉప్పలయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఉచిత డ్రైవింగ్ లైసెన్సులు అందజేత

నవతెలంగాణ-ఆలేరు రూరల్

గొంగిడి మహేందర్ అన్న యువసేన ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత డ్రైవింగ్ లైసెన్సులను మండలంలోని కొల్లూరు గ్రామానికి చెందిన 100 మంది కి శుక్రవారం బి ఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు జనగాం వెంకట పాపిరెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ గాజుల లావణ్య వెంకటేష్, సర్పంచ్ కోటగిరి జయమ్మ ,మండల యూత్ అధ్యక్షుడు కృష్ణ ,మండల ఉపాధ్యక్షుడు గాజుల చంద్రయ్య ,ఉప సర్పంచ్ మహేందర్ ,పార్టీ నాయకులు కోటగిరి హరినాథ్ ,మధు ,మహేందర్, యాదగిరి ,నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే అభ్యర్థిగా అనంతరెడ్డి దరఖాస్తు

నవతెలంగాణ-వలిగొండ రూరల్

భువనగిరి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా వలిగొండ మండలానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు వాకిటి అనంతరెడ్డి శుక్రవారం గాంధీభవన్‌లో దరఖాస్తు చేసుకొని పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలోజెడ్పీటీసీ వాకిటి పద్మా , మండల అధ్యక్షులు పాశం సత్తిరెడ్డి, ఎంపీటీసీ సామ రామ్ రెడ్డి, యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెలిమినేటి సురేష్, కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ బద్దం సంజీవరెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు బుర్ర నరసింహ, ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు సుంకిశాల పరమేష్, తదితరులు పాల్గొన్నారు.

కోదాడ నియోజకవర్గంలో రోడ్లకు మహర్దశ

- రోడ్ల నిర్మాణానికి రూ.7 కోట్లు మంజూరు చేసిన సీఎం కేసీఆర్
- ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్

నవతెలంగాణ-కోదాడరూరల్

నియోజకవర్గంలో రోడ్ల నిర్మాణానికి మహర్దశ పట్టిందని శాసనసభ్యులు బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. ఎమ్మెల్యే విజ్ఞప్తి మేరకు సీఎం కేసీఆర్ ఏడు కోట్ల రూపాయలు పంచాయతీ రాజ్ శాఖ ద్వారా మంజూరు చేశారు. ఈ మేరకు శుక్రవారం క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే నిధుల మంజూరు ఉత్తర్వులను విడుదల చేశారు. నిధులు విడుదల చేసిన సీఎం కేసీఆర్‌కు, మంత్రులకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. త్వరలో పెద్దఎత్తున రోడ్ల నిర్మాణం చేపడతామన్నారు. నియోజక వర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తానని తెలిపారు.కోదాడ నియోజకవర్గం శరవేగంగా



అభివృద్ధి చెందుతుందని తెలిపారు. నియోజకవర్గవ్యాప్తంగా ఉన్న అన్ని బీటీ రోడ్లను నిర్మిస్తామని తెలిపారు. మంజూరైన రోడ్లలో కేశవాపురం నుండి వల్లపురం రోడ్డు నిర్మాణానికి రూ.2 కోట్లు, నాయకన్‌గూడెం నుండి విభలాపురం రోడ్డు నిర్మాణానికి రూ.3 కోట్లు, అన్నారిగూడెం నుండి కర్కయలగూడెం రోడ్డు నిర్మాణానికి రూ.2 కోట్లు మంజూరయ్యాయని తెలిపారు.

ఆదిమూలం బాబు మృతి తీరని లోటు

నవతెలంగాణ-భువనగిరి

శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి భువనగిరి టు ఘట్కేసర్ రూట్ ఆటో యూనియన్ ఉపాధ్యక్షులు ఆదిమూలం బాబు (47) అకాల మరణం ఆటో యూనియన్ కు తీరనిలోటని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి. ఇమ్రాన్ అన్నారు. శుక్రవారం భువనగిరి కొత్త బస్టాండ్ ఎదురుగా ఆటో స్టాండ్ వద్ద ఆదిమూలం బాబు చిత్రపటానికి , ఆయన స్వగ్రామం బొమ్మలరామరం మండలం ఫకీర్ గూడెం గ్రామంలో ఆయన పార్థివ దేహం పై పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు గనబోయిన వెంకటేష్, సామల భాస్కర్, నాయకులు ఎండి షరీఫ్, రమేష్, భూపాల్ రెడ్డి, చంద్రయ్య, అశోక్, నరేష్, డానియల్, రమేష్, ఉపేందర్, కృష్ణ, సల్మాన్ పాల్గొన్నారు.

టికెట్ల కేటాయింపులలో బీసీలకు అన్యాయం

నవతెలంగాణ -సంస్థాన్‌నారాయణపురం

టికెట్ల కేటాయింపులో బిఆర్ఎస్ బీసీలకు అన్యాయం చేసిందని బీసీ సంక్షేమ సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం మండల కేంద్రంలో ప్లకార్డులతో ప్రదర్శన నిర్వహించారు.అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆ సంఘం నాయకులు వీరమళ్ళ కార్తీక్ మాట్లాడుతూ 60 శాతం ఉన్న బీసీలకు బిఆర్ఎస్ పార్టీ కేవలం 23 సీట్లు కేటాయించి బీసీలకు తీవ్ర అన్యాయం చేసిందన్నారు.అదేవిధంగా బీసీ రిజర్వేషన్ల పితామహుడు ఆరాధ్యులు బి.పి మండల్ జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీసీ యువజన సంఘం మండల అధ్యక్షులు కొప్పు రామకృష్ణ, బీసీ సంక్షేమ సంఘం మండల ప్రధాన కార్యదర్శి బొల్లపల్లి లక్ష్మణ్, బిసి యువజన మండల ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి భాను, తదితరులు పాల్గొన్నారు.

సుజల దాతగా పేరొందిన బీర్ల ఐలయ్య

నవతెలంగాణ-ఆలేరురూరల్

ఆలేరు నియోజకవర్గం సుజల దాతగా పేరుపొందిన వ్యక్తి టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బీర్ల ఐలయ్య అని ఆలేరు ఎంపీపీ గంధ మల్ల అశోక్ అన్నారు. శుక్రవారం మండలంలోని కొలనుపాక గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో గ్రామ ప్రజలకు ఇంటింటికి వాటర్ క్యాన్లు పంపిణీ చేసే కార్యక్రమంలో ఆయన మాట్లాడారు ,ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు విజయేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి చాడ రాజు ,మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఇమ్రాన్ ఖాన్, వార్డు సభ్యులు అమృతం బాలరాజు, గౌండ్ల మఠం రాజశేఖర్, వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్, ఉపాధ్యక్షుడు పరశురాములు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మహేష్ తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టులకు దళితబంధు ఇవ్వాలి

నవతెలంగాణ-సంస్థాన్‌నారాయణపురం

దళిత జర్నలిస్టులకు దళిత బంధు ఇవ్వాలని మాదిగ జర్నలిస్టుల ఫోరం నల్లగొండ జిల్లా అధ్యక్షులు జీడిమెట్ల రవీందర్ కోరారు. మునుగోడు నియోజకవర్గం లోని పలు మండలాలకు చెందిన పత్రికా,ఎలక్ట్రానిక్ మీడియా విలేకరులతో కలిసి శుక్రవారం ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ లో మునుగోడు శాసనసభ సభ్యులు కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి కి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిలా పనిచేస్తూన్న జర్నలిస్టులపై చిన్నచూపు చూడకుండా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో మేడి అశోక్,దుబ్బ విజయభాస్కర్, కలకొండ సంజీవ,బక్క అమరేందర్, శ్రావణ్ కుమార్, గాదేపాక రవీందర్, ఊరుపక్క వెంకటయ్య, పూదరి సైదులు,మంగి మహేష్,నేరెళ్ల సైదులు,కురుపాటి శ్రీను గొల్లబోయిన వెంకటయ్య,కాటిక సైదులు తదితరులు పాల్గొన్నారు.

జనశక్తి నాయకులను వెంటనే విడుదల చేయాలి

నవతెలంగాణ-తిరుమలగిరి

జనశక్తి అగ్ర నాయకులు కూరరాజన్న, అమర్, ఇతర నాయకుల అరెస్టులను ప్రతిఒక్కరూ ఖండించాలని సీపీఐఎంఎల్ ప్రజాపంథాసూర్యాపేట జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శివకుమార్ కోరారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ విచారణ పేరుతోటి అరెస్టు చేసి సీక్రెట్‌గా ఉంచడం ప్రజాస్వామ్య విరుద్ధమని, వారిని భేషరతుగా విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

ప్రభుత్వ భూమిని కాపాడాలి

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

జిల్లాలోని నేరేడుచర్ల శివారులో గల ప్రభుత్వ భూమిని కాపాడాలని సీపీఐఎంఎల్ ప్రజాపంథా జిల్లా నాయకులు పేర్ల నాగన్న కోరారు.శనివారం కలెక్టరేట్ ముందు ఆ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా చేసి ఏవో శ్రీదేవికి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేరెడుచర్ల సర్వే నంబర్ 243,244 లో గల ప్రభుత్వ భూమిలో 2018 నుండి పేదలు గుడిసెలు వేసుకొని జీవిస్తుంటే రెవెన్యూ,పోలీసు వారు అనేకసార్లు గుడిసెలు తీసివేసి పేదల మీద కేసులు పెట్టి జైలుకు పంపారన్నారు.అదే భూమిని నేడు చేస్తున్నారని ఆరోపించారు.ఈ కార్యక్రమంలో వాస పల్లన్న, వీరబాబు, పావని ,మరియమ్మ, చంద్రమ్మ లక్ష్మీ, కోటమ్మ, ఇతరులు పాల్గొన్నారు.

టీడీపీ పట్టణ అధ్యక్షునిగా జనపనేని కృష్ణారావు

నవతెలంగాణ-కోదాడరూరల్



టీడీపీ పట్టణ అధ్యక్షుడిగా జనపనేని కృష్ణారావును పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ ఆధ్వర్యంలో నియమించామని నియోజకవర్గ ఇన్‌చార్జి ఓరుగంటి ప్రభాకర్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షుడు మాట్లాడుతూ పట్టణంలోని 35 వార్డుల కమిటీలు వేసి పార్టీని బలోపేతం చేస్తానన్నారు.హుజూర్‌నగర్ రోడ్డు నందు కొత్తగా ఎన్టీఆర్ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తానన్నారు.త్వరలో జరగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ జెండా ఎగరవేస్తామని తెలిపారు.తన ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.

పెన్షన్లు పంపిణీ

నవతెలంగాణ-చివ్వెంల

సీఎం కేసీఆర్ మానవతాదృక్పథంతో పెన్షన్లను రూ.4016లకు పెంచి వికలాంగులకు అండగా నిలిచారని సర్పంచ్ బానోత్ బుజ్జి కాశీం అన్నారు.శుక్రవారం మండలంలోని రోళ్లబండతండా గ్రామపంచాయతీలో పెన్షన్లు అందజేసి మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో ఇస్తున్న పెన్షన్లు బీజేపీ,కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో లేవని తెలిపారు.ఈ కార్యక్రమంలో పెన్షన్‌దారులు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

నిత్యావసర వస్తువుల ధరలను నియంత్రించాలి

నవతెలంగాణ-మోత్కూరు

రోజురోజుకు పెరుగుతున్న నిత్యావసర వస్తువు ధరలతో పేద, మధ్య తరగతి ప్రజలు ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ధరలను నియంత్రించాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు డిమాండ్ చేశారు. మోత్కూరు మండలం పాలడుగు ఆ పార్టీ గ్రామశాఖ సమావేశం శుక్రవారం పిట్టల చంద్రయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ విధానాలతో దేశంలోనిత్యావసర ధరలకు విపరీతంగా పెరుగుతున్నాయని, ప్రధాని మోడీ ఉపాధిఅవకాశాలు దెబ్బతీస్తుండటంతో కార్మికులు, యువత ఉపాధి కోల్పోయి కుటుంబాలను పోషించుకోలేని దుస్థితి ఏర్పడిందని, కొనుగోలు శక్తి దెబ్బతిని ప్రజలు మరింతగా పేదరికంలోకి నెట్టబడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.రేషన్ షాపుల ద్వారా 14 రకాల నిత్యావసర సరుకులు పంపిణీ చేయాలని జీఎస్టీని ఎత్తేసి పన్నుల భారం తగ్గించాలని డిమాండ్ చేశారు. ఈసమావేశంలో నాయకులు కొంపెల్లి ముత్తమ్మ, దడిపెల్లి ప్రభాకర్, చింతకింది సోమరాజు, వెండి యాదగిరి, సైదులు, కొంపెల్లి గంగయ్య, వడ్డెపల్లి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

బీమాపాలసీ సౌకర్యం అమలు చేయడానికి కృషి

నవతెలంగాణ-భువనగిరిరూరల్

సొసైటీ సభ్యులకు అండగా ఉంటామని రాబోయే రోజుల్లో జర్నలిస్ట్ లకు బీమా పాలసీ సౌకర్యం అమలు చేయడానికి కృషి చేస్తామని అధ్యక్షుడు గొట్టం ఉపేందర్ రెడ్డి అన్నారు.శుక్రవారంయాదాద్రి భువనగిరి ప్రెస్ క్లబ్ (సొసైటీ) ఆధ్వర్యంలో భువనగిరి మండలం ముత్తి రెడ్డిగూడెం గ్రామానికి చెందిన జర్నలిస్టు మిత్రులు 6టీవీ రిపోటర్ బోల్లెపల్లి కిషన్ తల్లి అనారోగ్యంతో మరణించడంతో యాదాద్రి భువనగిరి ప్రెస్ సొసైటీ తరపున ఆర్థిక సహాయం 28,500 అందజేశారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు నీల కిరణ్ గౌడ్, ప్రధాన కార్యదర్శి గంధమల్ల రాజు, ఉపాధ్యక్షులు గడ్డ మీది చంద్రయ్య, కోశాధికారి అరె కుమార్, సహాయ కార్యదర్శి మెరుగు అనిల్,ప్రచార కార్యదర్శి పాశం నవీన్ సభ్యులు కూరేళ్ల మల్లేశం,జి. మహేష్,రాజు గౌడ్, యం. నర్సింహాచారి, సిద్ధుల శివ,పల్లెర్ల కుమార్,ఎన్ సురేష్ పాల్గొన్నారు.

జీపీ కార్యదర్శుల పనితీరుపై విచారణ

నవతెలంగాణ-మునుగోడు

మునుగోడు, చండూరు మండలాలలో విధులు నిర్వహిస్తున్న 25 మంది జూనియర్ పంచాయతీ కార్యదర్శుల పని విధానంపై శుక్రవారం అడిషనల్ కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ మండల పరిషత్ కార్యాలయంలో రికార్డులను పరిశీలించారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం గ్రామపంచాయతీ జూనియర్ కార్యదర్శులను కాంట్రాక్టు పద్ధతి నుండి పర్మిట్ చేసేందుకు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు రెండు మండలాల జూనియర్ కార్యదర్శుల పనితీరుపై సమగ్ర విచారణ చేసి నివేదికను ప్రభుత్వానికి నివేదిక పంపనున్నట్టు తెలిపారు. ఆయన వెంట డీపీఓ విష్ణువర్ధన్‌రెడ్డి, ఎంపీడీవో భాస్కర్, ఎంపీఓ సుమలత, స్వరూప రాణి తదితరులు ఉన్నారు.



మంత్రి హరీశ్‌రావును కలిసిన రామకృష్ణ

నవతెలంగాణ-మర్రిగూడ



తన పుట్టినరోజు సందర్భంగా మర్రిగూడ మండల రైతు బంధు సమితి కన్వీనర్ బచ్చు రామకృష్ణ శుక్రవారం వైద్యారోగ్య, ఆర్థికశాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావును హైద రాబాదులోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి మంత్రి చేత ఆశీర్వాదం తీసుకున్నారు. అనంతరం సాయంత్రం మర్రిగూడ మండల కేంద్రంలో బచ్చు రామకృష్ణ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. బీఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు, అభిమానులు,అధిక సంఖ్యలో పాల్గొని ఆయనతో కేక్ కట్ చేయించి బాణాసంచా కాల్చి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ నల్ల యాదయ్య, గ్రామశాఖ అధ్యక్షులు రాపోలు యాదగిరి, హరి ప్రసాద్, రవి, భీంజి, పగడాల యాదయ్య,ఈ ద కాశీ,బూరుగు నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

రెడ్లు వద్దు... బీసీలే ముద్దు...

టీడీపీ మండల అధ్యక్షులు దోమల వెంకన్న

నవతెలంగాణ-మర్రిగూడ

అన్ని పార్టీలు పునరాలోచన చేసి జనాభా ప్రాతిపదికన 60 శాతానికిపైగా ఉన్న బీసీ కులానికి చెందిన అభ్యర్థులకు బీఫామ్ ఇచ్చి ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటించాలని మర్రిగూడ మండల టిడిపి అధ్యక్షులు దోమల వెంకన్న శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. గత కొన్ని సంవత్సరాలుగా అగ్రకులాల నాయకులు రాజ్యాధికారాన్ని చేజిక్కించుకొని బీసీలను ఓట్ల కోసం మభ్యపెట్టి గెలిచిన తర్వాత బానిసలుగా చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాజ్యాధికారంలో రెడ్లు వద్దు బీసీలే ముద్దు అనే నినాదంతో ప్రతి బీసీ నాయకుడు ముందుకు సాగాలని కోరారు.

మైనార్టీ కార్పొరేషన్ చైర్మెన్‌కు సన్మానం

నవతెలంగాణ-మిర్యాలగూడ రూరల్

రాష్ట్ర మైనార్టీ కార్పొరేషన్ చైర్మెన్ డి రాజేశ్వరరావును శుక్రవారం హైదరాబాద్ నాంపల్లిలో జరిగిన కార్యక్రమంలో తెలంగాణ మెన్స్ అండ్ ఉమెన్ పాస్టర్స్ అసోసియేషన్ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ధీరవత్ హన్మానాయక్ రమాబాయి, సుధారాణి, జనార్దన్ అబ్రహం, సామ్యూల్, జోసెఫ్, లక్ష్మమ్మ, అశోక్, మోతిలాల్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ప్రజా చైతన్య యాత్ర

నవతెలంగాణ-నాంపల్లి

తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి చలమల్ల కృష్ణారెడ్డి మునుగోడు నియోజకవర్గంలోని నాంపల్లి మండలంలో శుక్రవారం దామెర, నేరళ్లపల్లి, నరసింహులగూడెం గ్రామాలలో ప్రజా చైతన్య యాత్ర ద్వారా గ్రామాలలో తిరుగుతూ ప్రజల సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన ఆయా గ్రామాలలో మాట్లాడుతూ రాబోయే సాధారణ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి రావడం ఖాయం అని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రవేశపెట్టె పథకాలను వివరించారు. మునుగోడు నియోజకవర్గంలో ప్రజలు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా తనను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాంపల్లి మండల పార్టీ అధ్యక్షులు కొమ్ము బిక్షం, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సయ్యద్ గఫార్, దామెర సర్పంచ్ దామెర యాదగిరి, నరసింహులగూడెం గ్రామశాఖ అధ్యక్షులు బెల్లంకొండ నాగరాజు, మండల మైనార్టీ నాయకులు ఎస్‌కే.చాంద్‌పాషా, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నిమ్మల వెంకటరెడ్డి, పానగంటి వెంకటయ్య, నాంపల్లి సంజీవ, గాదెపాక వేలాద్రి, కొరె శ్రీనివాస్, గడ్డం శ్రీను, ఎదుల్ల మహేష్ తదితరులు పాల్గొన్నారు.

మునుగోడు గడ్డపై బీఆర్ఎస్ జెండా ఎగరడం ఖాయం

బీఆర్ఎస్ జిల్లా నాయకులు చెరుకు లింగంగౌడ్

నవతెలంగాణ-మర్రిగూడ

వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో మునుగోడు గడ్డపై బిఆర్ఎస్ జెండా ఎగరడం ఖాయమని మర్రిగూడ మండల బీఆర్ఎస్ జిల్లా నాయకులు చెరుకు లింగంగౌడ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. గత పది సంవత్సరాల బీఆర్ఎస్ ప్రభుత్వ హయంలో మునుగోడులో పలు అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మునుగోడు బీఆర్ఎస్ అభ్యర్థిగా బరిలో దిగుతున్నందుకు కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డికి ఆయన శుభాకాంక్షలు తెలియజేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డిని అధిక మెజార్టీతో గెలిపిస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు.

సాముహిక వరలక్ష్మీ వ్రతంలో పాల్గొన్న ఎమ్మెల్యే

నవతెలంగాణ-మిర్యాలగూడరూరల్



మిర్యాలగూడ పట్టణంలోని సబ్ జైల్ రోడ్‌లోని శ్రీశ్రీ మహలక్ష్మి అమ్మవారి దేవస్థానంలో సామూహిక వరలక్ష్మీ వ్రతం కార్యక్రమంలో ఎమ్మెల్యే నల్లమోతు భాస్కరరావు, రైతు బంధు సమితి జిల్లా అధ్యక్షులు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డిలు హాజరై ప్రత్యేక పూజలు చేసి మాట్లాడారు. శ్రావణమాసంలో పవిత్ర దినమైన సామూహిక వరలక్ష్మీ వ్రతంలో పాల్గొన్న మహిళలందరికీ, నియోజకవర్గ ప్రజలకు అమ్మవారు చల్లగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో మహిళలు, భక్తులు పాల్గొని పూజలు, సామూహిక వరలక్ష్మీ వ్రతాన్ని నిర్వహించారు. అనంతరం ఎన్నిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో భక్తులకు అన్న ప్రసాద వితరణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కోడి వెంకటయ్య, బెక్కం వెంకటేశ్వర్లు , బీఆర్ఎస్ పార్టీ నాయకులు లచ్చిరెడ్డి, శ్రీనివాసు, సక్రామ్ నాయక్, కొడావత్ లక్ష్మీ రామ నాయక్, కుర్ర కాంతి, కుర్ర కృష్ణకాంత్ నాయక్, గోపి యాదవ్, సుబ్బారావు, వేణు, నరేష్, శంకర్ తదితులున్నారు.

రెండవ ఏఎన్ఎంలను రెగ్యులర్ చేయాలి

వరలక్ష్మీ వ్రతంతో నిరసన

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

సమస్యలు పరిష్కరించాలని రెండోవ ఏఎన్ఎంలు శుక్రవారం వరలక్ష్మీ వ్రతంతో నిరసన తెలిపారు. మహిళలకు ప్రీతి పాత్రమైన వరలక్ష్మీ వ్రతం కూడా రోడ్ మీద ఆందోళనతో 2వ ఏఎన్ఎం లు పూజలు చేసుకోవాల్సిన పరిస్థితి రావటం విచారకరమని జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లా దేవేందర్‌రెడ్డి ఆరోపించారు. నల్లగొండ జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద నిర్వహిస్తున్న రెండోవ ఏఎన్ఎంల నిరవధిక సమ్మె పదవ రోజు శ్రావణమాసం వరలక్ష్మీ వ్రతం సందర్భంగా నల్లగొండ జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు టెంట్ కిందనే ఏఎన్ఎంలు వరలక్ష్మీ వ్రతం చేశారు. ఈ సందర్భంగా దేవేందర్ రెడ్డి మాట్లాడారు. ప్రస్తుతం పని చేస్తున్న ఏఎన్ఎం లందరిని బే షరతుగా రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రెండవ ఏఎన్ఎంల యూనియన్ జిల్లా అధ్యక్షురాలు రత్నకుమారి, జిల్లా కార్యదర్శి నర్సమ్మ, విజయలక్ష్మి, ప్రమీల, అలివేలు, హైమావతి, ధనలక్ష్మి, గీతరాని, అనిత, మంజుల, సునిత, వెంకటమ్మ, తదితరులు పాల్గొన్నారు.

నేడు కోటి మొక్కలు నాటే కార్యక్రమం

నవతెలంగాణ-మర్రిగూడ

స్వాతంత్ర వజ్రోత్సవ ముగింపులో భాగంగా నేడు మర్రిగూడ మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలో ఉదయం 10 గంటలకు కోటి మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు ఎంపీడీవో జే.వెంకటేశ్వరరావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. రాజపేట తండా గ్రామ పంచాయతీలో జరిగే కోటి మొక్కలు నాటే కార్యక్రమంలో ఎంపీపీ మెండు మోహన్, జెడ్పిటిసి పాశం సురేందర్ పాల్గొంటారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, ప్రజలు భాగస్వాములై విజయవంతం చేయాలని కోరారు.

ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-చిట్యాల

నల్లగొండ శాసనసభ్యులు కంచర్ల భూపాల్‌రెడ్డి జన్మదిన సందర్భంగా శుక్రవారం చిట్యాల మండలం ఉరుమడ్ల గ్రామంలో శ్రీ శ్రీ శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు ఉయ్యాల నాగరాజుగౌడ్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం కేక్ కట్ చేసి పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సుంకరిధనమ్మ యాదగిరిగౌడ్, సర్పంచ్ కంచర్ల శ్రీనివాస్ రెడ్డి, ఎంపిటిసి పెద్ద బోయిన సత్తయ్య యాదవ్, ఉప సర్పంచ్ ఉయ్యాల లింగయ్యగౌడ్, ప్రధాన కార్యదర్శి దోటి బిక్షం బిఆర్ఎస్ సీనియర్ నాయకులు సుంకరబోయిన నరసింహ, ఆవుల నరసింహ తదితరులు పాల్గొన్నారు.

యోగా కోదండ రామాలయంలో వరలక్ష్మి పూజలు

నవతెలంగాణ-నకిరేకల్



మండలంలోని నోములు గ్రామంలో యోగ కోదండ రామాలయంలో ఆలయ చైర్మన్ గుండగోని జంగయ్య గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా వరలక్ష్మి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మహిళలు వరలక్ష్మీ వ్రతాలు ఆచరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రతినిధులు, భక్తులు పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబానికి ఆర్థికసాయం

నవతెలంగాణ-నకిరేకల్

మండలంలోని మంగళపల్లి గ్రామానికి చెందిన వడ్డెబోయిన నాగయ్య సతీమణి ఊహ ఇటీవల అకాలంగా మృతి చెందారు. శుక్రవారం బీఆర్ఎస్ నాయకులు బచుపల్లి గంగాధర్‌రావు మృతురాలి కుటుంబాన్ని సందర్శించి ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపి బాధిత కుటుంబానికి రూ. 15 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఆయన వెంట ఉప సర్పంచ్ చింతల శ్రీను, ఎస్ఎంసి చైర్మన్ గుణగంటి సురేష్, నాయకులు పోలగోని రాములు, బుల్లెద్దు లక్ష్మయ్య, కందికంటి రమేష్, గుడ్డేటి సైదులు, షేక్ మున్నీరు, తుమ్మల కృష్ణ, బిజిఆర్ సైన్యం ప్రతినిధులు పాల్గొన్నారు.

దళితబంధు అర్హులను నిష్పక్షపాతంగా ఎంపిక చేయాలి

నవతెలంగాణ-నకిరేకల్

దళిత బంధు అర్హులను నిష్పక్షపాతంగా ఎంపిక చేయాలని బిజెపి ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు గోలి ప్రభాకర్ డిమాండ్ చేశారు. శుక్రవారం మండలంలోని మర్రూర్, నోముల, పాలెం, ఒగోడు గ్రామాలలో పర్యటించి అక్కడ దళితులతో మాట్లాడారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. దళిత బందులో జరుగుతున్న అక్రమాలను తెలుసుకొని మాట్లాడారు. నియోజకవర్గ వ్యాప్తంగా దళితులందరికీ దళిత బంధు మంజూరయ్యే వరకు ప్రభుత్వంపై పోరాటం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు జిల్లా దాకయ్య, కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు నల్లెడ లక్ష్మయ్య భీమన పెల్లి నగేష్, సతీష్ పాల్గొన్నారు.

సామూహిక వరలక్ష్మి వ్రతం

నవతెలంగాణ-చిట్యాలటౌన్

చిట్యాలలోని కనకదుర్గ అమ్మవారి దేవాలయంలో శ్రావణ మాసం సందర్భంగా శుక్రవారం సామూహిక వరలక్ష్మి వ్రతములు అత్యంత వైభవంగా నిర్వహించారు. మహిళలు పెద్ద సంఖ్యలో హాజరై కుంకుమార్చనలో పాల్గొన్నారు. అర్చకులు వాసుదేవ శర్మ ఆచార్యత్వంలో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన వెంకట్ రెడ్డి, వైస్ చైర్మన్ కూరెల్ల లింగ స్వామి హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ శీలా సత్యనారాయణ, దేవాలయ అధికారి అంబటి నాగిరెడ్డి, డైరెక్టర్లు గంజి వెంకటేశం, పోకల అచ్చాలు, బుద్ధ విమల కృష్ణమూర్తి, సాయిరెడ్డి ప్రతాప రెడ్డి, జిట్ట శేఖర్, వరకాంతం నర్సిరెడ్డి, రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు వనమా వెంకటేశ్వర్లు, పాటి మాధవరెడ్డి, పందిరి గీత తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నోట్‌బుక్స్, పెన్నులు పంపిణీ

నవతెలంగాణ-దేవరకొండ

లయన్స్ క్లబ్ ఆఫ్ దేవరకొండ మిత్ర ప్రధాన కార్యదర్శి లయన్ కూరెళ్ల కృష్ణాచారి 36వ పుట్టినరోజు సందర్భంగా శుక్రవారం మూడు వేల రూపాయలు విలువ గలిగిన నోట్ బుక్స్, పెన్నులు దేవరకొండ బాడిగజంగాల కాలనీ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు లయన్ అంకం చంద్రమౌళి , కోశాధికారి లయన్ మాకం మహేష్ , పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సూర్యకళ , పగిడిమర్రి రఘురాములు,పులిపాటి సందీప్, కుంభం శ్రీనివాస్ గౌడ్, చెరిపల్లి యల్లయ్య, ఇడం రాములు తదితరులు పాల్గొన్నారు.



సీపీఐ సీనియర్ నాయకులు మృతి

నవతెలంగాణ-దేవరకొండ

దేవరకొండ మండలం పడమటిపల్లి సీపీఐ గ్రామశాఖ సీనియర్ నాయకులు కాటం లక్ష్మయ్య అనారోగ్యంతో మృతి చెందారు. సీపీఐ జాతీయ సమితి సభ్యులు, మాజీ ఎమ్మెల్యే పల్లా వెంకట్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్ల నరసింహారెడ్డి శుక్రవారం ఆయన మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. నివాళులర్పించిన వారిలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ఎండి. మైనోద్దీన్, పల్లా రంగారెడ్డి, సర్పంచ్ కిన్నెర యాదయ్య, దేపా సుదర్శన్‌రెడ్డి, గంగిడి రాంరెడ్డి, పల్లా సంజీవరెడ్డి, వలమల్ల ఆంజనేయులు, ఉపసర్పంచ్ గందే వెంకటేష్, సిపతి భూపాల్‌రెడ్డి, పల్లె కృష్ణయ్య, కాటం గోవర్ధన్, బొడ్డుపల్లి అర్జున్, పల్లె ప్రభాకర్ తదితరులు ఉన్నారు.

అంధకారంలో వలిగొండ గ్రామపంచాయతీ వీధులు

- ఇబ్బందుల్లో ప్రజలు
- స్పందన లేని పాలకవర్గం

నవతెలంగాణ- వలిగొండ



వలిగొండ పట్టణ కేంద్రంలో నాలుగు నెలల నుండి వీధిలైట్లు వెలగక వెలగడంలేదు. ప్రజలు ఇక్కట్లు పడుతున్నా పాలకవర్గం స్పందించడం లేదు. స్థానిక ఆదాయం లక్షల్లో వస్తున్నప్పటికీ ఖర్చులు చేయకుండా చేసినట్లు చూపిస్తూ రూ లక్షలు అవినీతికి పాల్పడుతున్నట్టు అనేక ఆరోపణలు వినిపిస్తున్నాయి. గురువారం రాత్రి నవతెలంగాణ పట్టణమంతా తిరిగి చూడగా ఎస్‌బీఐ కాలనీ బేడ బుడగ జంగాల కాలనీ, చింత బావి ఎస్సీ కాలనీ, ఓల్డ్ ఎమ్మార్వో ఆఫీస్ ,పాత అంగడి అయ్యప్ప కాలనీ .టవర్ కాలనీ. వడ్డెర బస్తి .మల్లేపల్లి మెయిన్ రోడ్డు .మల్లెపల్లి గ్రామం తోపాటు 14 వార్డుల్లో పలుచోట్ల వీధిలైట్లు ఏర్పాటు చేయకపోవడంతో అంధకారంలో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మే నెలలో గ్రామ సభ జరిగింది ఆ గ్రామసభలో స్థానిక జనరల్ ఫండ్ 20 లక్షలు నిల్వ ఉన్నాయని తెలిపారు జూన్ మాసంలో రేణుక ఎల్లమ్మ కళ్యాణ మహోత్సవం సందర్భంగా పట్టణంలో 200 వీధిలైట్లు ఏర్పాటు చేస్తామని చెప్పి కేవలం రిప్లేస్మెంట్ కింద వచ్చిన లైట్లు మాత్రమే ఏర్పాటు చేశారు జూలై నెలలో మల్లేపల్లి గ్రామంలో గ్రామసభ జరిగింది ఆ గ్రామసభలో సీపీఐ(ఎం)నాయకులు పండగ ముందు లైట్లు ఏర్పాటు చేస్తామని చెప్పి ఎందుకు ఏర్పాటు చేయలేదని సర్పంచ్‌ను నిలదీశారు. సర్పంచ్ భర్త సమాధానం ఇస్తూ రూ.7లక్షలు వీధిలైట్లు కొనుగోలు చేసినట్లు ఆదాయ వయాల్లో రాయమని పంచాయతీ కార్యదర్శిని ఆదేశించారు. ఆగస్టు నెల ముగుస్తున్నప్పటికీ ఇప్పటివరకు ఒక్క వీధిలైటు కూడా ఏర్పాటు చేయకపోవడం గమనార్హం

బీపీ మండల్ ఆశయ సాధనకు కృషి చేయాలి

నవతెలంగాణ-మోత్కూరు

బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం బీహార్ సీఎం బీపీ. మండల్ యాదవ్ ఎంతో కృషి చేశారని, ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని బీసీ రిజర్వేషన్ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు బుర్ర శ్రీనివాస్ కోరారు. బీపీ మండల్ యాదవ్ 105వ జయంతి సందర్భంగా బీసీ రిజర్వేషన్ సాధన సమితి ఆధ్వర్యంలో శుక్రవారం మున్సిపల్ కేంద్రంలోనిచెరువు కట్ట చౌరస్తాలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీసీరిజర్వేషన్ సాధన సమితి పట్టణ అధ్యక్షుడు నిలిగొండ మత్స్యగిరి, నాయకులు బండారు వీరస్వామి, ఎర్రబెల్లి ముత్తయ్య, బోడ భాస్కర్, బుంగ నవీన్, మహ్మద్ నిజాం, పోతరబోయిన వీరస్వామి, మాశెట్టి సాయిరాం, బోడసోమనర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

హామీల అమలులో సీఎం పూర్తిగా విఫలం

నవతెలంగాణ -భువనగిరిరూరల్

హామీల అమలులో తెలంగాణ సీఎం కేసీఆర్ పూర్తిగా విఫలమయ్యారని శిరహట్టి (కర్ణాటక) ఎమ్మెల్యే చంద్రు మనాలీ ఆరోపించారు. పేదలకు డబుల్ బెడ్రూం ఇండ్లు ఇస్తామని హామీ ఇచ్చి ఎనిమదేండ్లు గడిచినా, ఇప్పటివరకు అందించలేదన్నారు. యాదాద్రి జిల్లా బీజేపీ అధ్యక్షుడు పీవీ శ్యాంసుందర్రావు అధ్యక్షతన అర్హులైన వారందరికీ డబుల్ బెడ్ రూం ఇండ్లు ఇవ్వాలని కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పీఎం ఆవాస్ యోజన స్కీంను కూడా అమలు చేయడం లేదన్నారు. నిరుద్యోగ భృతి చెల్లిస్తామని గత ఎన్నికల సమయంలో హామీ ఇచ్చిన కేసీఆర్, మళ్లీ ఎన్నికలు వచ్చినా అమలు చేయలేదన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు కాసం వెంకటేశ్వర్లు, దాసరి మల్లేశం, కార్యవర్గ సభ్యుడు గూడూరు నారాయణ రెడ్డి, పడాల శ్రీనివాస్, వట్టిపల్లి శ్రీనివాస్ గౌడ్, సూదగాని హరిశంకర్ గౌడ్, సీఎన్ రెడ్డి, చందా మహేందర్, మాయ దశరథ, జనగాం నర్సింహచారి లు పాల్గొన్నారు.

మద్దెలమ్మ ఏడో వార్షిక బోనాల మహోత్సవాన్ని జయప్రదం చేయండి

నవతెలంగాణ-చౌటుప్పల్



ఈ నెల 30,31 తేదీల్లో చౌటుప్పల్ పట్టణకేంద్రంలోని మణికంఠనగర్‌లోని శ్రీశ్రీశ్రీ మరుద్వతి మద్దెలమ్మ అమ్మవారి 7వ వార్షిక బోనాల మహోత్సవ కార్యక్రమాలను జయప్రదం చేయాలని దేవాలయ వ్యవస్థాపక అధ్యక్షులు గోశిక స్వామి తెలిపారు. శుక్రవారం దేవాలయం ఆవరణలో దేవాలయకమిటీ ఆధ్వర్యంలో బోనాల మహోత్సవ ఆహ్వాన పత్రికలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో గోశిక రవీందర్, గుర్రం నర్సింహా, గంజి రామచంద్రం, జెల్ల నర్సింహా, గోశిక రాజేందర్, పురుషోత్తం, వనం ధనుంజయ, నల్ల రమేశ్, బాల్యం చంద్రయ్య, వనం రాజు, కోడి వనిత, వనం జయశ్రీ, గోశిక వినయ్, నర్సింహా, బడుగు జయప్రకాశ్, రామకృష్ణ పాల్గొన్నారు.

అభ్యుదయ యూత్ నూతనకమిటీ ఎన్నిక

నవతెలంగాణ-చౌటుప్పల్



చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని రామ్‌నగర్‌లోని అభ్యుదయ యూత్ నూతనకమిటీని శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షునిగా వర్కాల వెంకట్‌కుమార్‌గౌడ్, యూత్ అధ్యక్షునిగా తొర్పునూరి బాబుగౌడ్ ఎన్నికయ్యారు. గణేశ్ ఉత్సవకమిటీ అధ్యక్షునిగా చెవగోని వెంకటేశ్‌గౌడ్, ఉపాధ్యక్షునిగా వర్కాల జయరామ్, ప్రధానకార్యదర్శిగా కళ్లెం నాగరాజు, కోశాధికారిగా సందగల్ల నాగరాజు, కార్యదర్శిగా బాలగోని శివ, తొర్పునూరి సాయిగౌడ్ ఎన్నికయ్యారు.

నియోజకవర్గ ప్రజా సమస్యలపై కదం తొక్కిన సీపీఐ(ఎం)

నవతెలంగాణ- ఆలేరు టౌన్





ఆలేరు రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేస్తూ, రాష్ట్ర ప్రభుత్వం గెజిట్ విడుదల చేయడంతోపాటు, నియోజకవర్గంలోని గంధ మల్ల రిజర్వాయర్ను నిర్మాణం చేపడుతున్నట్లు, వెంటనే రాష్ట్ర ప్రభుత్వం శాసనసభలో తీర్మానం చేస్తూ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటన విడుదల చేయాలని సీపీఐ(ఎం) ఆలేరు పట్టణంలో చేపట్టిన రెండు రోజుల రిలే దీక్షలు, కలెక్టరేట్ ముట్టడి, ధర్నా విజయవంతం అయ్యాయి. ఆలేరు పట్టణంలో ఆ పార్టీ పట్టణ, మండల కమిటీలు చేపట్టిన రెండు రోజుల దీక్షలకి, జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజు హాజరై దీక్షలకు మద్దతు తెలిపారు. గంధ మల్ల రిజర్వాయర్ సాధన కొరకు,ఆలేరు ప్రభుత్వ ఆసుపత్రినీ 100 పడకల ఆసుపత్రి గా మార్చాలని, 21వ తేదీన కలెక్టరేట్ ముందు మహాధర్నా విజయవంతం కొరకు ప్రణాళిక బద్ధంగా జిల్లా కమిటీ పిలుపుమేరకు మండల పట్టణ కమిటీలు దీక్షలు నిర్వహించాయి. నియోజకవర్గం సమస్యల పరిష్కారం కోసం ఎమ్మెల్యే సునీత, ఆలేర్ రెవిన్యూ డివిజన్ ఏర్పాటు చేస్తూ ముఖ్యమంత్రి నుండి సందేశం అందిందని రహదారి బంగ్లా వద్ద విలేకర్ల సమావేశంలో తెలిపారని ఈ సందర్భంగా గుర్తు చేశారు.మళ్లీ రెండోసారి ఆలేర్ రెవిన్యూ డివిజన్ కోరుతూ శాసనసభలో వినతి పత్రం ఇవ్వడంతో పాటు, జిల్లా కలెక్టర్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వ పాలన అధికారులకు తెలియజేశారని, శాసనసభ రద్దులోపు ప్రభుత్వం రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేస్తూ ప్రకటన చేయాలని ,అలాగే గందమల్ల రిజర్వాయర్ నిర్మాణంపై ప్రభుత్వం పై అపనమ్మకంతో ప్రజల్లో అనేక సందేహాలు, అపనమ్మకాలు ఉన్నాయని,రిజర్వాయర్ ఉన్నదా, లేదా ప్రభుత్వం వెంటనే స్పష్టం చేయాలని, రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ వెంటనే స్పందించి గంధ మల్ల రిజర్వాయర్ నిర్మాణ పనులు చేపడుతున్నట్లు ప్రజలకు తెలియజేయాలని పేర్కొన్నారు. పురాతనమైన చరిత్ర గల ఆలేరు నియోజకవర్గ కేంద్రం ఒకప్పుడు తాలూకాగా వేలుగు వెలిగిన సంగతి అందరికి తెలిసిందేనని వివరించారు.ఆలేరు నియోజకవర్గం కేంద్రంలోని ప్రభుత్వ వైద్యశాల, ముప్పై పడకల నుండి 100 వంద పడకలను ఏర్పాటు చేయాలని , కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ను ఏరియా ఆసుపత్రిగా మారుస్తున్నట్లు వెంటనే ఉత్తర్వులు జారీ చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని, వైద్య ఆరోగ్యశాఖ కోరారు. ఆలేరు నియోజకవర్గములో పేరుకుపోయిన సమస్యలు వెంటనే పరిష్కరించాలని కోరుతూ ఈనెల 21న చేపట్టిన మహా ధర్నా ద్వారా ప్రభుత్వానికి, అధికారులకు తెలియజేశారు. ఆలేరు మండలం లోని వివిధ గ్రామాలకు పోయే దారులలో ఉన్న లో లెవెల్ కాజ్ వే లను హై లెవెల్ బ్రిడ్జి లు గా మార్చాలని,ఆలేరు - సాయి గుడెం-మందనపల్లి - కొల్లూరు - తూర్పు గూడెం - గొలను కొండ గ్రామాలను కలుపుతూ బి .టి రోడ్ వేయాలని,గుండ్ల గూడెం ,పటేల్ గూడెం ,శ్రీనివాస పురం కు పోయే పాత హై వే ను మరమ్మతులు చేయాలని,ఆలేరు పెద్ద వాగు బ్రిడ్జి నీ వెడల్పు చేయాలని,ఆలేరు పట్టణంలోని అండర్పాస్ రైల్వే గేట్, అసంపూర్తిగా ఉన్న అండర్ పాస్ నిర్మాణం ను వేగవంతం చేయాలని రిలే దీక్షల ద్వారా తెలియజేశారు. భూపాధితుల సమస్యలు పరిష్కరించాలని తహసీల్దార్ కార్యాలయం ఎదుట బాధితుల చపట్టిన ధర్నా విజయవంతమైంది.ఈ ధర్నాలో ఆ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నరసింహ, జిల్లా కార్యవర్గ సభ్యులు మాటూరి బాలరాజు, మండల కార్యదర్శి ధూపటి వెంకటేష్ , భూబధితుల కన్వీనర్ తీగల వెంకటేష్ ఇతర కమిటీ సభ్యుల తో సమస్య పరిష్కారం కోసం గలమెత్తారు . వంటావార్పు కార్యక్రమం చేపట్టి నిరసన తెలియజేశారు. పట్టణ కార్యదర్శి ఎంఏ. ఇక్బాల్, మండల కార్యదర్శి దూపటి వెంకటేష్, మండల కార్యదర్శి వర్గ సభ్యులు సత్య రాజయ్య, జూకంటి పాల్, తులసయ్య, సిఐటి పట్టణ కన్వీనర్ మోరిగాడి రమేష్, పిక్క గణేష్, సంగీ రాజు, దాసి శంకర్, బొమ్మ కంటి లక్ష్మీనారాయణ రిలే దీక్షలు విజయవంతంకోసం కృషి చేశారు.

ఎమ్మెల్యేను కలిసిన మార్కెట్ చైర్మెన్

నవతెలంగాణ -వలిగొండరూరల్

వలిగొండ మండల నూతన మార్కెట్ కమిటీ చైర్మెన్ రాష్ట్ర నాయకులు పైళ్ల రాజ వర్ధన్ రెడ్డి భువనగిరి శాసనసభ్యులు ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ చిట్టెడి జనార్దన్ రెడ్డి, సర్పంచులు తుమ్మల వెంకట్ రెడ్డి,గూడూరు శివశాంత్ రెడ్డి , సోలిపురం సాగర్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు లక్ష్మారెడ్డి, సంజీవరెడ్డి, సత్తిరెడ్డి మాజీ సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు.

కొండగడప ప్రధానోపాధ్యాయుడు సస్పెన్షన్

నవ తెలంగాణ-మోత్కూరు

మోత్కూరు మున్సిపాలిటీ పరిధిలోని కొండగడప గ్రామ ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఇ.యాదగిరి సస్పెండ్ అయ్యారు. హెచ్‌ఎం యాదగిరి విధులకు సక్రమంగా హాజరవడం లేదని, మధ్యాహ్న భోజనంలో పిల్లల సంఖ్య హాజరు కంటే ఎక్కువ చూపుతున్నారని ఆరోపిస్తూ గ్రామస్తులు డీఈవోకు ఫిర్యాదు చేశారు. దీంతో యాదాద్రి డీఈవో నారాయణరెడ్డి ఈనెల 22న పాఠశాలను సందర్శించి విచారణ జరిపారు. గ్రామస్తులు చేసినఆరోపణలతో పాటు పాఠశాల ఉపాధ్యాయుల పని సర్దుబాటుకు కూడా ఆటంకం కలిగించారని నిర్ధారణ కావడంతో హెచ్‌ఎం యాదగిరిని సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారని ఇన్చార్జి ఎంఈవో శ్రీధర్ శుక్రవారం విలేకరులకు తెలిపారు.

రోడ్డుకు మరమ్మతులు

నవతెలంగాణ-బొమ్మలరామారం

బొమ్మలరామారం మండలం ఎర్రగుంట నుండి కాజీపేట వరకు రోడ్డు అధ్వానంగా ఉన్న రహదారులను చూసి కాంగ్రెస్ ఆలేరు నియోజకవర్గ సీనియర్ నాయకులు కల్లూరు రామచంద్రారెడ్డి శుక్రవారం తన సొంత నిధులతో రోడ్డు మరమ్మత్తులు పనులు చేపట్టారు. గ్రామస్తులు ప్రయాణికులు ఎలాంటి పదవులు ఆశించకుండా, అడగగానే రోడ్డు సమస్య తీర్చినందుకు ప్రత్యక్ష కృతజ్ఞతలు తెలిపారు.

అభివృద్ధిపై బహిరంగ చర్చకు ఎమ్మెల్యే చిరుమర్తి సిద్ధమా?

- సీసీ రోడ్లు వేయగానే అభివృద్ధి అయినట్టా
- బీఎస్పీ నకిరేకల్ నియోజకవర్గ ఇన్‌చార్జి ప్రియదర్శిని మేడి సవాల్
- బీఎస్పీ కార్యాలయం ప్రారంభం

నవతెలంగాణ- రామన్నపేట



కోట్లాది రూపాయల నిధులు తెచ్చి నియోజకవర్గంలో అభివృద్ధి చేశానని గొప్పలు చెప్పుకుంటున్న ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య నకిరేకల్ నియోజకవర్గ అభివృద్ధి పై బహిరంగ చర్చకు సిద్ధమా అని బీఎస్పీ నకిరేకల్ నియోజకవర్గ ఇన్‌చార్జి మేడి ప్రియదర్శిని సవాల్ విసిరారు. శుక్రవారం మండల కేంద్రంలో బీఎస్పీ రాష్ట్ర కన్వీనర్ మర్రి శోభ చేతుల మీదుగా బీఎస్పీ మండల కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నియోజకవర్గంలో అక్కడక్కడ కొన్ని సిసి రోడ్లు నిర్మించగానే సంపూర్ణ అభివృద్ధి సాధించినట్లా అని ఆమె ప్రశ్నించారు. గ్రామాలలో మౌలిక వసతులు లేక ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని, ఉపాధి అవకాశాలు లేక నిరుద్యోగులు, యువత నిర్వీర్యం అవుతున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. అనేక గ్రామాలలో లింకు రోడ్లు అస్తవ్యస్తంగా మారాయని నడవడానికి కూడా అవకాశం లేకుండా పోయిందని అన్నారు. మంచినీళ్ల లేక గ్రామీణులు వేలాది రూపాలు పోసి కొనుగోలు చేసి తాగాల్సిన పరిస్థితులు ఉన్నాయన్నారు. అభివృద్ధి చేశామని ఎమ్మెల్యే ఆయన అనుచరులు గొప్పలు చెప్పుకోవడం కాదని, ప్రజలు గొప్పగా మాట్లాడుకోవాలని అన్నారు. సంక్షేమ పథకాలను ఆశ చూపి కార్యకర్తలను అయోమయానికి గురి చేస్తున్నారని ఆమె ఆరోపించారు. మహనీయుల ఆశయాల సాధన, అంబేద్కర్ ఆలోచన విధానాలు, బీఎస్పీ వ్యవస్థాపకులు మాయావతి నాయకత్వంలో రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పర్యవేక్షణలో నకిరేకల్ లో బీఎస్పీ జెండాను ఎగరవేస్తామని ఆమె ధీమా వ్యక్తం చేశారు. అంతకుముందు బీఎస్పీ మండల అధ్యక్షులు మేడి సంతోష్ కుమార్ పుట్టినరోజు వేడుకలను సుభాష్ సెంటర్ లో ఘనంగా నిర్వహించారు. అనంతరం స్థానిక ప్రభుత్వాసుపత్రిలో రోగులకు పండ్ల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళ కన్వీనర్ నర్ర నిర్మల, నల్లగొండ జిల్లా ఇన్చార్జి ఆదిమల్ల గోవర్ధన్, కోడి భీమ ప్రసాద్, గ్యార మారయ్య, నియోజకవర్గ మహిళా కన్వీనర్ మర్రి శోభ, చిట్యాల మండల అధ్యక్షులు గ్యార శేఖర్, మండల ప్రధాన కార్యదర్శి నకరికంటి నరసింహ, నాయకులు గద్దపాటి రమేష్, పావురాల నరసింహ, తదితరులు పాల్గొన్నారు.

వార్డులో తిరుగుతూ..సమస్యలు తెలుసుకుంటూ..

నవతెలంగాణ-నకిరేకల్

నకిరేకల్ మున్సిపాలిటీ పరిధిలోని ఆరో వార్డులో స్థానిక ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పర్యటించారు. వార్డులో కలియ తిరుగుతూ ప్రజలను కలుస్తూ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పలు సమస్యలు కాలనీవాసులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురావడంతో సంబంధిత అధికారులకు ఫోన్ చేసి పరిష్కరిస్తూ ముందుకు సాగారు. నియోజకవర్గ ప్రజల రుణం తీర్చుకునేలా నియోజకవర్గాన్ని మరింత చేసేందుకు రానున్న ఎన్నికల్లో ఆశీర్వదించాలని కోరారు. ఆయన వెంట మున్సిపల్ చైర్మెన్ రాచకొండ శ్రీనివాస్‌గౌడ్, స్థానిక నాయకులు ఉన్నారు.

అధికారంలోకి రానున్నది కాంగ్రెస్సే

నవతెలంగాణ-నకిరేకల్

త్వరలో నిర్వహించే అసెంబ్లీ ఎన్నికలలో అధికారంలోకి రానున్నది కాంగ్రెస్ పార్టీ అని టీపీసీసీ రాష్ట్ర మాజీ కార్యనిర్వాహక కార్యదర్శి రవీందర్ పేర్కొన్నారు. శుక్రవారం మున్సిపాలిటీ పరిధిలోని 20వ వార్డులో గడపగడపకు కాంగ్రెస్ పార్టీ హామీల కరపత్రం పంపిణీ కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి తిరుగుతూ అందజేశారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఆయన వెంట యూత్ కాంగ్రెస్ నకిరేకల్ టౌన్ అధ్యక్షుడు చనగోని రాజశేఖర్‌గౌడ్, వంటెపాక ప్రసాద్, వంటెపాక నక్షత్, నర్సింగ్ మహేష్‌గౌడ్, మొహమ్మద్ జావీద్ పాషా, చనగోని నాగరాజు, పల్లపు ముత్యాలు, పట్టేటి వెంకటేష్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ అభ్యర్థిగా దరఖాస్తు చేసుకున్న పోకల దేవదాసు

నవతెలంగాణ-చిట్యాలటౌన్



నల్లగొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి పోకల దేవదాసు శుక్రవారం గాంధీభవన్‌లో నకిరేకల్ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థిగా దరఖాస్తు చేసుకున్నారు. చిట్యాల పట్టణానికి చెందిన తను గత 30 సంవత్సరాలుగా అధికారంలో ఉన్న అధికారంలో లేకున్నా కాంగ్రెస్ పార్టీలోనే ఉంటున్నానని, బీఆర్ఎస్ ప్రభుత్వం పెట్టిన నిర్బంధాలను ఎదుర్కొంటూ ఎన్నో త్యాగాలకు ఓర్చి, ఎల్లవేళలా కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి పాటుపడుతున్నానని అధిష్టానం తనను అభ్యర్థనను పరిశీలించి తనకు పోటీ చేసే అవకాశం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గార్లపాటి చంద్రశేఖర్ ,చేపూరి శేఖర్‌రెడ్డి, ఏకారి లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

ఎంజేఎఫ్ అధ్యక్ష, కార్యదర్శులుగా వీరయ్య, ప్రసాద్

నవతెలంగాణ-వేములపల్లి





మాదిగ జర్నలిస్టు ఫోరం మండల అధ్యక్ష, కార్యదర్శులుగా పుట్టల వీరయ్య, జేరిపోతుల ప్రసాద్ శనివారం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జర్నలిస్టు సమస్యలు పరిష్కరించడానికి కృషి చేస్తామన్నారు. ఉపాధ్యక్షులుగా జెర్రిపోతుల పార్థసారథి, మెరుగు భరత్ కుమార్, సహాయ కార్యదర్శులుగా బొంగర్ల సైదులు, పుట్టల జానయ్య, ట్రెజరర్‌గా పుట్టల నాగయ్య, కార్యవర్గ సభ్యులు గా ధైద సైదులు, రెముడాల సతీష్, పెద్దమం నాగరాజు ఎన్నిక అయ్యారు.

యాదవ యుద్ధభేరికి తరలిన నాయకులు

నవతెలంగాణ -భువనగిరిరూరల్

యాదాద్రి భువనగిరి జిల్లా నుంచి యాదవ యుద్ధభేరి సభకు విద్యావంతులు వేదిక యడాద్రి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సుమారు 600 మంది అన్ని మండలాల నుండి పఠనం నుండి తరలి వెళ్లినట్లు విద్యావంతుల వేదిక జిల్లా అధ్యక్షులు కొత్తపల్లి ఆనంద్ యాదవ్ తెలిపారు. శుక్రవారం ఆయన జిల్లా నుంచి హైదరాబాద్కు బయలుదేరే ముందు మాట్లాడారు. చట్టసభల్లో బీసీలకు రిజర్వేషన్ కల్పించాలని కోరుతూ సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సభకు బయలుదేరి వెళ్లిన, జిల్లా కార్యవర్గం మండలాల అధ్యక్షులు ,కార్యదర్శులు అనుబంధమైన సంఘాల నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

కూర రాజన్న, అమర్‌లను విడుదల చేయాలి

నవతెలంగాణ- ఆలేరుటౌన్

భారత విప్లవోద్యమ నాయకుడు,జనశక్తి పార్టీ అగ్ర నేతలు కూర రాజన్న,అమర్ లతో పాటు మరో నలుగురిని నల్లగొండ జిల్లా పోలీసులు కుక్కడం వద్ద అక్రమంగా అరెస్ట్ చేసి డీటీసీకి తరలించినట్లు మీడియా ద్వారా తెలిసిందని,వీరిని వెంటనే బేషరతుగా విడుదల చేయాలని, అరెస్ట్ ను ధ్రువీకరించి కోర్టులో హాజరు పరచాలని సీపీఐ (ఎం-ఎల్) న్యూడెమోక్రసీ యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ నాయకులు శుక్రవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.కామ్రేడ్ రాజన్న కు అనారోగ్య సమస్యల నేపద్యంలో వెంటనే మెరుగైన వైద్యం అందించాలనీ డివిజన్ కార్యదర్శి బెజడి కుమార్ కోరారు.

ఓటరు జాబితాపై సమీక్షా సమావేశం

నవతెలంగాణ-చండూరు

స్థానిక మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో ఓటరు జాబితాపై నియోజకవర్గ స్థాయిలో వివిధ శాఖ అధికారులతో గురువారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మునుగోడు నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి దామోదర్‌రావు మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన వారు తప్పనిసరిగా దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈ నెల 21న ప్రచురించిన ఓటరు జాబితాపై ఏలాంటి ఆక్షేపణలు ఉన్న వచ్చే నెల 19వ తేదిలోగా దరఖాస్తు చేయాలన్నారు. అనంతరం వాటిని పరిశీలించి వచ్చే నెల 28వ తేదిన తొలగిస్తామన్నారు. అక్టోబర్ 4వ తేదిన ఓటరు లిస్టు ఫైనలైజేషన్ చేయనున్నట్లు తెలిపారు. ఈ నెల 26, 27వ తేది లో,అక్టోబర్ రెండు, మూడవ తేదిలలో ఓట నమోదుపై స్పెషల్ క్యాంపియన్ నిర్వహిస్తున్నందున ఆయా గ్రామాల్లో ఉన్న బీఎస్ఓలు వారి వారి పోలింగ్ కేంద్రాల్లో ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు అందుబాటులో ఉండి ఓటర్ నమోదు



దరఖాస్తులు స్వీకరించాలన్నారు. అనంతరం బూత్ లెవల్ అధికారులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో 7 మండలాల తహశీల్దార్లు, 7 మండలాల పోలీస్ అధికారులు, చౌటుప్పల్ ఎసీపీ మోగులయ్య, సిఐ చౌటుప్పల్, చండూరు, నాంపల్లి సీఈలు బూత్ ఆఫీసర్లు, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అల్లున్ని సన్మానించిన అత్తామామ

నవతెలంగాణ-పెద్దవూర



అల్లు అర్జున్ ఇప్పుడు హీరోగా టాప్ గేర్‌లో దూసుకెళ్తున్నారు. టాలీవుడ్ స్థాయి దాటి పాన్ ఇండియా ఇమేజ్ వచ్చింది. అల్లుడి విజయాన్ని, పాపులారిటీని చూసి ఆయన మామయ్య ఉప్పొంగిపోతున్నారు. తండ్రికి పుత్రోత్సహంలా, మామకి జామాతోత్సవం అన్నమాట. అల్లు అర్జున్ మామయ్య కంచర్ల చంద్రశేఖర్‌రెడ్డి తాజాగా మొదట్లో పుష్ప సినిమా హిట్టు అవడంతో ఘనంగా సన్మానం చేశారు. చంద్రయాన్ - 3 ప్రయోగంలో ప్రపంచ దేశాలలో భారత దేశం అగ్రమామిగా నిలిచినట్లుగా, ఉత్తమ జాతీయ నటుడు అవార్డు అందుకున్న ఐకాన్ స్టార్ అల్లు అర్జున్‌కు 69 సంవత్సరాల తెలుగు చలనచిత్ర పరిశ్రమ చరిత్రలో మొదటిసారిగా ఉత్తమ జాతీయ అవార్డు పొంది అగ్రస్థానంలో నిలవడం తెలుగు జాతికే కాక యావత్ భారతజాతి గర్విస్తుండడంతో భవిష్యత్తులో మరిన్ని జాతీయ, అంతర్జాతీయ అవార్డులను పొందాలని అభిమానుల ఆశీస్సులు మెండుగా ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ రెండవ సారి అల్లు అర్జున్ మామ కంచర్ల చంద్ర శేఖర్‌రెడ్డి దంపతులు అల్లునికి హైదరాబాద్‌లో వారి నివాసంలో అభినందనలు తెలిపారు.

ప్రజల సమస్యలు తెలుసుకోవడానికే బహుజన రచ్చబండ

బీఎస్పీ మునుగోడు నియోజకవర్గ ఇన్‌చార్జి శంకరాచారి

నవతెలంగాణ-మర్రిగూడ

ప్రజా సమస్యలు తెలుసుకోవడం కోసమే బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆదేశాల మేరకు బహుజన రచ్చబండ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని బిఎస్పి మునుగోడు నియోజకవర్గ ఇన్‌చార్జి ఆందోజు శంకరాచారి అన్నారు. శుక్రవారం మర్రిగూడ మండలం అజ్జాలపురం, యరగండ్లపల్లి గ్రామలలో బహుజనుల రచ్చబండ కార్యక్రమం నిర్వహించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. మునుగోడు ఉపఎన్నికలో ఈ గ్రామాలకు ఇన్చార్జ్‌గా ఉన్న ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి ఎన్నో హామీలను ఇచ్చి ఇప్పటికీ మళ్ళీ తిరిగి చూడలేదని వాపోయారు. నర్సింహపురం నుండి బుగ్గ వరకు అదేవిధంగా మాల్ వరకు రోడ్డు వేయిస్తానని చెప్పి నేటికీ జాడ లేడని ఎద్దేవ చేశారు. ఎలక్షన్లలో ఓట్ల కోసం బస్సు వేయించి ఎలక్షన్ పూర్తయిన తర్వాత బస్సు బంద్ అయ్యిందని, బస్సు సౌకర్యం లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ బహుజనుల సమస్యలను తెలుసుకుంటూ గత తొమ్మిది నెలలుగా ప్రణాళికలను సిద్ధం చేస్తున్నారని వాటి పరిష్కారానికి రాబోయే సాధారణ ఎన్నికల్లో బిఎస్పి పార్టీకి ప్రజలు పట్టం కట్టాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పూదరి సైదులు, స్టార్ లీడర్ అరుణ, ఏర్పుల అర్జున్,గండు నాగేంద్రబాబు,జిల్లా ఇసి మెంబర్ పల్లెటి రవీందర్, మర్రిగూడ అధ్యక్షులు గ్యార వెంకటేష్, ప్రధాన కార్యదర్శి కత్తుల నర్సింహ, పల్లేటి వినోద్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రతకు చర్యలు

నవ తెలంగాణ- ఆలేరుటౌన్

ఆలేరు పురపాలక సంఘంలో 12 వార్డులలో పరిసరాల పరిశుభ్రతకు పటిష్టమైన చర్యలు తీసుకుంటామని వస్పరి శంకరయ్య అన్నారు. ఏర్పట్టణంలో శుక్రవారం పలు వార్డుల నాయన పరిశీలించారు. 12వ వార్డు కుమ్మరివాడలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పరిశీలన ,రైల్వే గేట్ ప్రాంతంలోని అండర్ గ్రౌండ్ పనులు పరిశీలించారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సత్యనారాయణ, బాలరాజ్, చిమ్మి శివమల్లు, భరత్, మక్బుద్,రాములు తదితరులు పాల్గొన్నారు.

నిరుపేద ఎస్సీలకు దళిత బంధు నిల్

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్

మండలంలోని నిరుపేదలు నిజమైన ఎస్సీ కుటుంబాలకు దళిత బంధు పథకం రావట్లేదని శుక్రవారం పంతంగి గ్రామంలో విలేకరుల సమావేశంలో బోయ లింగస్వామి మాదిగ మాట్లాడారు. స్థానిక ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి ఆయన మనసులకు,బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకే దళిత బంధు ఇస్తున్నాడని దుయ్యబట్టారు. నిజమైన ఎస్సీ కుటుంబాలకు దళిత బంధు పథకం ఇవ్వాలని బోయ లింగస్వామి మాదిగ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బోయ శ్రావణ్ కుమార్, నిరంజన్,పవన్,జోసఫ్ తదితరులు పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ యువకుడు మృతి

నవతెలంగాణ-వేములపల్లి

బస్సు ప్రమాదంలో తీవ్ర గాయాలు పాలైన వ్యక్తి హైదరాబాదులో చికిత్స పొందుతూ మృతి చెందినట్లు ఎస్సై విజయ్ కుమార్ శనివారం తెలిపారు. మండలంలోని అన్నపురెడ్డిగూడెం సమీపంలో ఈ నెల 21న నిర్వహించిన ప్రయివేట్ ట్రావెల్ బస్సు ప్రమాదంలో ఇద్దరు మృతి చెందగా ఛత్తీస్గఢ్‌కి చెందిన గణపతి లహరే(28) తీవ్ర గాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం హైదరాబాద్ ఉస్మానియా తరలించారు. గురువారం రాత్రి చికిత్స పొందుతూ మృతి చెందాడు.

నూతన ట్రాన్స్‌ఫార్మర్ ప్రారంభం

నవతెలంగాణ-నాంపల్లి

నాంపల్లి మండల కేంద్రంలో కరెంటులో ఓల్టేజ్ సమస్యను తీర్చడం కోసం అదనంగా ఏర్పాటుచేసిన ట్రాన్స్ఫార్మర్ ను నాంపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం డైరెక్టర్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కుంభం కృష్ణారెడ్డి శుక్రవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు కర్నే యాదయ్య, పెద్దిరెడ్డి రాజశేఖర్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు పోలోజు నరసింహ చారి, ఎలక్ట్రిసిటీ లైన్ ఇన్స్పెక్టర్ నరసింహ, జూనియర్ లైన్ మెన్ తిరుమలేష్, ఆర్టిజెన్ రమేష్ పాల్గొన్నారు.

అన్ని రంగాలలో రిజర్వేషన్ కల్పించాలి

నవతెలంగాణ-మిర్యాలగూడ

ప్రభుత్వ, ప్రయివేట్ రంగాలలోనూ వెనకబడిన వర్గాలకు రిజర్వేషన్ సౌకర్యం కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందని బీసీ సంఘం జిల్లా కార్యదర్శి బంటు కవిత, బంజారా ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు మాలోత్ దశరథ్ నాయక్ అన్నారు. బీపీ మండల్ కమిషనర్ బిందేశ్వరి ప్రసాద్ మండల్ 105 వ జయంతి సందర్భంగా శుక్రవారం మిర్యాలగూడలోని రవీంద్ర భారతి ఉన్నత పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు. బీసీ రిజర్వేషన్ కోసం మండల్ కమిషన్ ప్రతిపాదించిన 40 అంశాలను అమలుపర్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఈ.జ్వాలా వేంకటేశ్వర్లు, సురేష్ యాదవ్, అంజి యాదవ్, సురేష్ కిరణ్, కరస్పాండెంట్ మధుసూదన్‌రెడ్డి, రామ్‌రెడ్డి, రమాదేవి ఆసిఫ్, విజయలక్ష్మి, పద్మ దీపిక, సుమలత, కందుల నర్సిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎన్ఎస్‌యూఐ అధ్యక్షునికి సన్మానం

నవ తెలంగాణ -వలిగొండ రూరల్

ఎన్ఎస్‌యూఐ భువనగిరి నియోజకవర్గం అధ్యక్షునిగా ఎన్నికైన బొల్లెపల్లి వినయ్ భువనగిరి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ మాజీ ఇన్‌చార్జి పోతంశెట్టి వెంకటేశ్వర్లు, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్, భువనగిరి మున్సిపల్ మాజీ చైర్మెన్ బర్రె జహంగీర్, ఎస్సీ సెల్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు దర్గాయి హరి ప్రసాద్ , కౌన్సిలర్ ఈరపాక నరసింహని మర్యాదపూర్వకంగా కలిసి శ్వారు. భువనగిరి శ్రీ లక్ష్మీనరసింహ డిగ్రీ కళాశాల విద్యార్థులు వినయ్ ని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శిలు పాండల శరత్ ,మహమ్మద్ మసూద్, చేగూరి పృథ్వీరాజ్ ,బందారపు చరణ్ కుమార్ , చుక్క కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

29న చలో హైదరాబాద్

నవతెలంగాణ- యాదగిరిగుట్ట రూరల్

కేంద్ర మోడీ, కేసిఆర్ ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా ఈ నెల 29 న, ఇందిరాపార్క్(ధర్నా చౌక్)వద్ద నిర్వహించనున్న మహాధర్నాను విజయవంతం చేయాలని ఐఎఫ్ టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.జనార్ధన్ కార్మిక, ఉద్యోగులను కోరారు. శుక్రవారం, యాదగిరిగుట్ట మండలం మల్లాపురం, చిన్నగౌరాయపల్లి గ్రామాలలో ఇందిరాపార్క్ ధర్నాకు సంబంధించిన పోస్టర్ లను హమాలీ కార్మికులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పీ వై ఎల్ జిల్లా ప్రధాన కార్యదర్శి బేజాడి కుమార్, తెలంగాణ ప్రగతిశీల హమాలీ అండ్ మిల్ వర్కర్స్ వర్కర్స్ ఫెడరేషన్ జిల్లా నాయకులు బరిగే మదార్, మోటే శ్రీశైలం, కొంగర సాయిరాం, గడ్డం యాదగిరి, పుర్మ చంద్రయ్య, బత్తెం మధు, పుర్మ నర్సింహులు, తదితరులు పాల్గొన్నారు.